తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం \ ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ
సోమవారం 16 సెప్టెంబర్ 2024
పేజీలు : 18

## తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా
# మహేశ్ కుమార్ గౌడ్ బాధ్యతలు స్వీకరణ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో నూతన పీసీసీ అధ్యక్షుడిగా మహేశ్ కుమార్ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు

## కార్యకర్తల జోలికి వస్తే చూస్తూ ఊరుకోం
# తాటతీస్తాం

"కొంత మంది సన్నాసులు మన వాళ్ల ఇంటికి వస్తాం అన్నారు. కానీ మనవాళ్లే వారి ఇంటికి వెళ్లారు. ఇంటికి రమ్మన్నవాడు ఇప్పుడు మా మీద దాడి చేశారు అంటున్నారు. మా మంచి తనం చేతగాని తనం అనుకోవద్దు. మా ప్రెసిడెంట్ సౌమ్యుడే కావొచ్చు..కానీ అతని వెనుక నేనున్నా.



- మా మంచి తనం చేతగాని తనం అనుకోవద్దు
- మా ప్రెసిడెంట్ సౌమ్యుడే కావొచ్చు..కానీ అతని వెనుక నేనున్నా
- మా కార్యకర్తల జోలికి రావొద్దు.
- ఎన్నికల్లో ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేస్తున్నా
- అరికేపూడి గాంధీ ఎపిసోడ్.. బీఆర్ఎస్ నేతలకు సీఎం రేవంత్‌రెడ్డి మాస్ వార్నింగ్
- "దూలం లెక్క పెరిగిన ఓ సన్నాసి రైతు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని నాకు సవాల్ విసిరారు
- ఇచ్చిన మాట ప్రకారం తమ ప్రభుత్వం 23లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.18వేల కోట్లు వేశాం.
- అధికారంలోకి వచ్చిన 90రోజుల్లో 30వేల ఉద్యోగాలు కల్పించాం
- 35వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చాం.

హైదరాబాద్

తెలంగాణ పీసీసీ చీఫ్ గా బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ... ఇచ్చిన మాటకు కట్టుబడి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని వెల్లడించారు. కానీ, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ కు పదేళ్ల పాటు అధికారం దక్కలేదని అన్నారు. గత పదేళ్లు తెలంగాణ ప్రజలు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ఎన్నో పోరాటాలు చేసిన అనంతరం, తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తీసుకువచ్చామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ విజయంలో కార్యకర్తలదే కీలకపాత్ర అని స్పష్టం చేశారు. శేరిలింగపల్లి ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ ఎపిసోడ్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించారు. బీఆర్ఎస్ నేతలకు మాస్ వార్నింగ్ ఇచ్చారు. - మిగతా3లో



## పరిపాలన మీకు మాత్రమే
# తెలుసని అనుకోవద్దు

- కేటీఆర్ పై పొన్నం ప్రభాకర్ విమర్శలు
- మానకొండూరు చెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి పొన్నం
- శాంతిభద్రతలు ఉండరాదని కేటీఆర్ కోరుకుంటున్నారా అంటూ ఫైర్
- గత పదేళ్లలో ఏం జరిగిందో మాకు తెలియదా అంటూ వ్యాఖ్యలు

హైదరాబాద్

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హైదరాబాద్ శాంతిభద్రతల పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలో, మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. కరీంనగర్ లో ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో శాంతిభద్రతలు - మిగతా3లో

# కార్యకర్తల జోలికి వస్తే చూస్తూ ఊరుకోం తాటతీస్తాం

-మొదటిపేజీ తరువాయి

"కొంత మంది సన్నాసులు మన వాళ్ల ఇంటికి వస్తాం అన్నారు. కానీ మనవాళ్లే వారి ఇంటికి వెళ్లారు. ఇంటికి రమ్మన్నవాడు ఇప్పుడు మా మీద దాడి చేశారు అంటున్నారు. మా మంచి తనం చేతగాని తనం అనుకోవద్దు. మా ప్రెసిడెంట్ సౌమ్యుడే కావొచ్చు..కానీ అతని వెనుక నేనున్నా. మా కార్యకర్తల జోలికి రావొద్దు. కార్యకర్తల జోలికి వస్తే చూస్తూ ఊరుకోం తాటతీస్తాం" అని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఈరోజు(ఆదివారం) టీపీసీసీ నూతన అధ్యక్షుడిగా నిజామాబాద్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ హైదరాబాద్ గాంధీ భవన్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ, మాజీ మంత్రి హరీష్‌రావుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "దూలం లెక్క పెరిగిన ఓ సన్నాసి రైతు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని నాకు సవాల్ విసిరారు. ఇచ్చిన మాట ప్రకారం తమ ప్రభుత్వం 23లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.18వేల కోట్లు వేశాం. రాజీనామా చేస్తా అన్నా.. ఆ సన్నాసి ఎక్కడ దాకున్నాడు. రూ. 2 లక్షలకు పైగా రుణం ఉన్నవారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. సన్న వడ్లకు రూ. 500బోనస్ ఇచ్చి ఆదుకుంటాం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 90రోజుల్లో 30వేల ఉద్యోగాలు కల్పిచ్చాం. 35వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చాం. మొదటి ఏడాదిలో 65 వేల ఉద్యోగాలు ఇచ్చిన ప్రభుత్వం దేశంలో ఏది లేదు. ఆ ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే. రూ. 140కోట్ల జనాభా ఉన్న దేశానికి ఒలంపిక్స్‌లో ఒక్క పతకం రాకపోవడం అవమానకరం. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభిస్తున్నాం. త్వరలో రాష్ట్రానికి రీజనల్ రింగ్ రోడ్డు రాబోతుంది. ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలు జోడెద్దుల్లా ప్రజల్లోకి తీసుకు వెళ్లాలి. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి మహేష్ గౌడ్ తనదైన పాత్ర పోషించారు. అసలైన ఫైనల్స్ 2029లో ఉన్నాయి. దేశంలో గెలిచి రాహుల్ గాంధీను ప్రధాని చేసినప్పుడే కాంగ్రెస్ పార్టీ అసలైన ఫైనల్ గెలిచినట్లు. 2029లో తెలంగాణ నుంచి 15మంది ఎంపీలను గెలిపించే వరకు ఎవరు విశ్రమించొద్దు" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేస్తున్నామని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, పేదలకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తున్నామని రేవంత్ రెడ్డి వెల్లడించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లోనే రుణమాఫీ చేశామని... రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పామని, చేసి చూపించామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు ఏర్పడిన రెండో రోజు నుంచే హామీల అమలు మొదలైందని, తమది పేదల ప్రభుత్వం అని నిరూపించామని అన్నారు. తెలంగాణలో పదేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. 38నెలలు టీపీసీసీ అధ్యక్షుడిగా పార్టీని ముందుకు తీసెకెళ్లానని తెలిపారు. ఇంద్రవెల్లిలో దళిత గిరిజన దండోరా పూరించి వెనక్కి తిరిగి చూడలేదని అన్నారు. రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి అమలు చేశామని స్పష్టం చేశారు. రూ.10లక్షల ఆరోగ్య శ్రీ ఇచ్చి తమది పేదల ప్రభుత్వమని నిరూపించామని అన్నారు. 23లక్షల రైతుల ఖాతాల్లో రూ. 18వేల కోట్లు వేశామని గుర్తుచేశారు. తాను, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలంగాణ వ్యాప్తంగా పాదయాత్ర చేశామని తెలిపారు.

## తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా మహేశ్ కుమార్ గౌడ్ బాధ్యతలు స్వీకరణ..

-మొదటిపేజీ తరువాయి

మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ, ఏఐసీసీ సెక్రెటరీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు, కాంగ్రెస్ ముఖ్య నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యారు. పదవీ బాధ్యతల అనంతరం మహేశ్ కుమార్ గౌడ్?కు సీఎం రేవంత్ రెడ్డి, డీప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభినందలు తెలిపారు.

ఈ ఏడాది జులై 7న అప్పటివరకూ టీపీసీసీ చీఫ్‌గా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి పదవీ కాలం ముగిసింది. దీంతో ఆ స్థానం కోసం పలువురు సీనియర్ నేతలు పోటీ పడ్డారు. వీరిలో కాంగ్రెస్ ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాష్కీ గౌడ్, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ పేర్లు బలంగా వినిపించాయి. వీరంతా పదవి కోసం ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అయితే అనూహ్యంగా పార్టీ అధిష్ఠానం మహేశ్ కుమార్ గౌడ్ పేరు ప్రకటించింది. ఆయన నియామకాన్ని తెలియజేస్తూ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ ప్రకటన సైతం విడుదల చేశారు. ఈ మేరకు ఇవాళ సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో మహేశ్ కుమార్ గౌడ్ టీపీసీసీ చీఫ్‌గా పగ్గాలు చేపట్టారు.

## పరిపాలన మీకు మాత్రమే తెలుసని అనుకోవద్దు

-మొదటిపేజీ తరువాయి

ఉండకూడదని కేటీఆర్ కోరుకుంటున్నారా? అని ప్రశ్నించారు. గత పదేళ్లలో ఏం జరిగిందో మాకు తెలియదా? తెలంగాణలో శాంతిభద్రతలపై ఏంచేయాలో మాకు తెలుసు... పరిపాలనా సామర్థ్యం మీకు మాత్రమే ఉందని అనుకోవద్దు... మీకంటే మెరుగ్గా పాలించే సత్తా మాకుంది అని స్పష్టం చేశారు. హైదరాబాదులో గణేశ్ మహా నిమజ్జనానికి ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని, సంతృప్తికర వాతావరణంలో నిమజ్జనం చేయడానికి తగిన ఏర్పాట్లు చేశామని చెప్పారు. నిమజ్జనం రోజున సచివాలయం కూడా పూర్తి స్థాయిలో పనిచేస్తుందని తెలిపారు. గతంలో నిమజ్జనం రోజున సచివాలయం మూతపడేదని, నిమజ్జనం వేళ బీఆర్ఎస్ వాళ్ల గురించి మాట్లాడడం కూడా అనవసరం అని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఏదైనా ఉంటే... గణేశ్ నిమజ్జనం తర్వాత చూసుకుందామని విపక్షాలకు తేల్చి చెప్పారు. 18వ తేదీ వరకు రాజకీయ వ్యాఖ్యలకు దూరంగా ఉందామని పిలుపునిచ్చారు. గణేశ్ నిమజ్జనం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అందరూ కృషి చేయాలని, అప్పటివరకు సంయమనంతో ఉందామని అన్నారు. రేపు (సెప్టెంబరు 16) కరీంనగర్ లో గణేశ్ నిమజ్జనం నేపథ్యంలో, మానకొండూరు చెరువు వద్ద ఏర్పాట్లను మంత్రి పొన్నం ప్రభాకర్ నేడు పరిశీలించారు. ఈ సందర్భంగానే ఆయన పైవ్యాఖ్యలు చేశారు.

## తెలంగాణ టెక్నికల్ యూనివర్సిటీగా సాంకేతిక విద్యామండలి

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ మండలి త్వరలోనే యూనివర్సిటీగా మారనుంది. ఈ మేరకు ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించింది. రాష్ట్రంలోని పాలిటె క్నిక్ కాలేజీల పర్యవేక్షణ కోసం ఏర్పాటుచేసిన సాంకేతిక విద్యామండలిని వర్సిటీగా మారనుంది. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను ఇంజినీరింగ్ కాలేజీలుగా హోదా పెంచిన నేపథ్యంలో.. ప్రత్యేకంగా ఆ కళాశాలల నియంత్రణకు ఓ యూనివర్సిటీ అవసరమని ప్రభుత్వం భావించింది. ఈ మేరకు ఇప్పటికే గుజరాత్‌లో పనిచేస్తున్న సాంకేతిక విశ్వవిద్యాలయంపై విద్యాశాఖ అధ్యయనం చేసింది

## బీజేపీ, బీజేఎల్పీ మధ్య విబేధాలు...

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర బీజేపీలో నిప్పుల కుంపటి మళ్లీ రాజుకుంటుంది. ఇప్పటికే కొత్త, పాత నేతల పంచాయతీ పార్టీ కార్యాలయం దాటి.. జరగాల్సిన డ్యామేజ్ జరిగిపోతుందని టాక్ నడుస్తోంది. ఇక తాజాగా పార్టీ రాష్ట్ర నేతలకు, బీజేఎల్పీకి మధ్య మరోసారి వివాదం మొదలైంది. ఎమ్మెల్యేలు, రాష్ట్ర నాయకత్వం పూర్తిగా కమ్యూనికేషన్ లేకుండా పోయిందనే ప్రచారం జరుగుతోంది. రేపో మాపో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ప్రకటన ఉంటుందనే ప్రచారం కొనసాగుతున్న తరుణంలో ఎవరికి ఆ పదవి దక్కుతుందనే విషయంపై ఇప్పటికీ ఎవరికీ క్లారిటీ లేకపోవడం సర్వత్రా అనుమానాలకు దారి తీస్తోంది.ప్రస్తుత తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా ఉన్న కిషన్ రెడ్డి.. కేంద్ర మంత్రిగా, జమ్మూకాశ్మీర్ పార్టీ ఎన్నికల ఇంఛార్జ్‌గా అదనపు బాధ్యతలు మోస్తున్నారు. అది చాలదన్నట్టు, రాష్ట్ర పార్టీ వ్యవహారాల్లో కొంత మంది నేతలకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తూ.. వారితోనే అన్నీ చేయిస్తున్నారన్న విమర్శలు కిషన్‌రెడ్డిపై వెల్లువెత్తుతున్నాయి. అధ్యక్ష పదవి ఎట్టి పరిస్థితుల్లో వలస నేతలకు దక్కకూడదని కిషన్ రెడ్డి పావులు కదుపుతున్నారనే వాదనలు సొంత పార్టీలోనే బయటపడుతున్నాయని చర్చించుకుంటున్నారుబీజేఎల్పీ లీడర్‌గా వున్న ఏలేటి మహేశ్వర్ రెడ్డితో పాటు.. కొంత మంది ఎమ్మెల్యేలను టార్గెట్ చేస్తున్నారనే ఆరోపనలు సైతం పుట్టుకొస్తున్నాయి. అందుకు తగ్గట్టుగానే జరుగుతున్న పరిణామాలకు ప్రత్యక్షంగా కిషన్ రెడ్డి కనిపించకపోయినా.. ఆయన అనుచరవర్గం కొంత మంది పాత్ర మాత్రం స్పష్టంగా కనిపిస్తుందంటున్నారు. ఈ క్రమంలోనే పార్టీకి ఉన్న ఎనిమిది మంది ఎమ్మెల్యేలను.. పార్టీ ఆఫీసులోని నేతలు లైట్ తీసుకుంటున్నాని జోరుగా చర్చ జరుగుతోంది. గెలిచిన 8 మంది ఎంపీల్లో కూడా ఇద్దరు తప్ప.. మిగతా వారు వేరే పార్టీల నుంచి చేరిన వారే కావడంతో.. వారిని కూడా లెక్కలోకి తీసుకోవడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయిఅంతే కాకుండా బీజేపీ ప్రజా ప్రతినిధులు ఎవరూ.. పార్టీ రాష్ట్ర కార్యాలయం మెట్లు ఎక్కడానికి కూడా ఇష్ట పడటం లేదని గుసగుసలు వినిపిస్తున్నాయి. కిషన్ రెడ్డి, లక్ష్మణ్ మీడియా సమావేశాలు తప్ప ఇంకెవరికీ పార్టీ ఆఫీసులో సమావేశం పెట్టేందుకు వీల్లేకుండా అంక్షలు విధించారని.. పార్టీ ఇన్ సైడ్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. మీడియా సమావేశం నిర్వహించాలంటే ఎంత పెద్ద లీడరైనా సబ్జెక్ట్ ఏంటో ముందే చెప్పి.. సబ్జెక్ట్ నచ్చితే ఓకే లేదంటే లేదు అనే రీతిలో పరిస్థితి మారిందని అనుకుంటున్నారు. పార్టీలో ఏం చెప్పాలన్న, ఏం మాట్లాడలన్న, అధ్యక్షుల వారే చెప్పాలి, లేదా జనరల్ సెక్రటరీలు మాత్రమే చెప్పాలి అన్నట్టు వ్యవహారం నడుస్తోందని నేతలు వారి సన్నిహితుల దగ్గర వాపోతున్నారట. అందుకే బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి తన మకాం అసెంబ్లీకి మార్చుకున్నారని కూడా అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.రాష్ట్ర బీజేపీ నేతలు ఏలేటిని టార్గెట్ చేసి.. ఆయనను పార్టీ కార్యక్రమాల్లో ఇన్వాల్వ్ అవ్వనివ్వకుండా అడ్డుపడుతున్నారనే టాక్ వినిపిస్తోంది. పార్టీ చేసే ఏ కార్యక్రామాల్లోనూ బీజేఎల్పీ నేతకు పిలుపు ఉండదని.. కనీసం ఫ్లెక్సీల్లో కూడా ఆయన ఫోటో వేయడం లేదని ఏలేటి వర్గం ఆరోపిస్తోంది. ఇదంతా పలువురు సీనియర్ నేతలు కావాలనే చేస్తున్నారని ఏలేటీ వర్గం మండిపడుతుంది. కిషన్ రెడ్డికి తెలియకుండా ఇదంతా జరుగుతోందా.. లేక కిషన్ రెడ్డే ఇదంతా చేయిస్తున్నారా అనే అనుమానాలు సైతం వ్యక్తమవుతున్నాయి.తాజాగా జరిగిన వరద ప్రభావిత ప్రాంతాల పర్యటనలోనూ బీజేఎల్పీ నేతకు ప్రయార్టీ ఇవ్వలేదని వాపోతున్నారు. ఎమ్మెల్యేలంతా కలిసి వరద ప్రభావిత ప్రాంతాలను పర్యటిస్తామని.. అందుకు అనుగుణంగా షెడ్యూల్ తయారు చేయాలని పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డికి ఫోన్ చేసినా.. కనీసం స్పందించలేదని ఎమ్మెల్యేలు గుర్రుగా ఉన్నారట. ప్రధాన కార్యదర్శులు, పార్టీ కార్యాలయంలో ఉంటూ అందర్నీ డామినేట్ చేయాలని చూస్తున్నారని బీజేపీ వర్గాలు మండిపడుతున్నాయి.ఈ క్రమంలోనే అసెంబ్లీలో బీజేఎల్పీ మీటింగ్ ఏర్పాటు చేసుకున్నారు. ఃఏఒఖ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ భేటీలో.. పార్టీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా బీజేపీ ఎంపీలు హాజరయ్యారు.

# ప్రపంచ దేశాల్లో మన సంస్కృతి, సాంప్రదాయాలకు గౌరవం

- ధాతృత్వం, సేవాభావం ఆర్యవైశ్యులకే సాధ్యం
- అద్భుతంగా వినాయక నవరాత్రోత్సవ వేడుకలు
- గణేశుడికి లక్ష పుష్పార్చన
- రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత

జగదేవపూర్, సెప్టెంబర్15(ప్రజాజ్యోతి)

ప్రపంచ దేశాల్లో మన సంస్కృతి సాంప్రదాయాలకు గౌరవం గుర్తింపు దక్కుతుండగా, ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద నవరాత్రోత్సవ వేడుకలు అద్భుతంగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత పేర్కొన్నారు. ఆదివారం జగదేవపూర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న నవరాత్రి ఉత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి తో కలిసి ఆమె ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహిళలు నిర్వహించిన లక్ష పుష్పార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవా భావం, దాతృత్వం ఆర్యవైశ్యులకే సొంతమని, సేవకు ప్రతిరూపంగా ఆర్యవైశ్యులు నిలుస్తున్నట్లు స్పష్టం చేశారు. అలాగే ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక భావన ఉండాలని, తద్వారా భగవంతుడి కృపాకటాక్షాలు తప్పకుండా మనపై ఉంటాయని చెప్పారు. ముఖ్యంగా ఆర్య వైశ్యులు రాజకీయంగా,



సామాజికంగా, ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలు సంవృద్ధిగా పండాలని, పాలకులపై గణేశుడి సంపూర్ణ ఆశీస్సులు ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సముద్రాల హరినాథ్ గుప్త, శ్రీనివాస్, సీనియర్ నాయకులు బుద్ధ వెంకటయ్య, బుద్ధ మహేందర్, బాల నారాయణ, చంద్రశేఖర్ ,నాగరాజు, కుకటపు కొండలు, వెంకటేశం, అమర రాము, శ్రీనివాస్, రామ్ నివాస్, పెద్ది శంకర్ గుప్త, పెద్ది శ్రీనివాస్, కిరణ్, ఆర్యవైశ్య నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ క్రీడా పోటీలలో విజయం సాధించిన గబ్బర్ సింగ్ టీం

చేర్యాల ప్రజాజ్యోతి :



సిద్దిపేట జిల్లా చేర్యాల మండల కేంద్రంలో పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలలో విజయం సాధించిన గబ్బర్ సింగ్ టీం ఆంధ్రప్రదేశ్ హోమ్ మినిస్టర్ మరియు సినీ హీరో అయినటువంటి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా చేర్యాల మండల కేంద్రంలో గత నాలుగు రోజులుగా పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు ఆరు టీంలు తలపడగా గబ్బర్ సింగ్ టీం విజయం సాధించింది పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు అయినటువంటి బుట్టి హరీష్ మాట్లాడుతూ మా అభిమాన హీరో అయినటువంటి పవన్ కళ్యాణ్ పుట్టినరోజున ఈ క్రీడా పోటీలు నిర్వహించడం చాలా సంతోషాన్ని కలిగించింది క్రీడాకారులను అభినందించారు ఈ కార్యక్రమంలో ఎండి అన్వర్ నాని కర్ణాకర్ రాజీవ్ రెడ్డి కోణం నర్సింలు పిల్లి ఆనంద్

# తొగట క్రైస్తవ సంఘం అధ్యక్షులుగా చిన్నయ్య



జగదేవపూర్:సెప్టెంబర్15(ప్రజాజ్యోతి)

జగదేవపూర్ మండలం అలిరాజ్ పేట గ్రామంలో ఆదివారం తొగట క్రైస్తవ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చిన్నయ్య, ఉపాధ్యక్షుడిగా బాలరాజు, కోశాధికారి శీలం క్రీస్తురాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు చిన్నయ్య మాట్లాడుతూ రానున్న రోజుల్లో గ్రామంలో పలు రకాల సామాజిక కార్యక్రమాలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో పాధర్ అనిల్, అంతోని, పోలిశెట్టి భాలస్వామి, గోవిందు కిరన్, మదాను జోజప్ప, మాదాను దనరాజు,వసల వినయ్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గంగమ్మ చెంతక గణపయ్య



జగదేవపూర్, సెప్టెంబర్15(ప్రజాజ్యోతి)

మండలంలోని మునిగడపలో వినాయక నిమజ్జన కార్యక్రమం ఆదివారం వైభవంగా జరిగింది. వాహనంపై వినాయక విగ్రహాన్ని వీధుల గుండా ఊరేగించారు. మునిగడప శివాలయంలో తిలక్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకునికి తొమ్మిది రోజులపాటు విశేష పూజలు అందుకున్నారు. నవరాత్రులు అనంతరం ఘనపయ్య తన తల్లి గంగమ్మ వడిలోకి చేరాడు. ఈ కార్యక్రమంలో గుర్రం వేద, గుర్రం శ్రీకాంత్, గుర్రం నవీన్, శ్రీకాంత్ గౌడ్, తాడేం వినయ్ ,అశోక్, కిషన్ యాదవ్, కార్తీక్, బృహత్, ఓం స్వరూప్, శ్రీమాన్, విష్ణు తేజ్ యాదవ్ ఉన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నంగునూరు ప్రజాజ్యోతి :

నంగునూరు మండలంలోని మగ్దూంపూర్ ఉన్నతపాఠశాలలో 2009-10 లో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు వారు నెమరు వేసుకున్నారు. 15 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను పూర్వవిద్యార్థులు సన్మానించారు. ఈ సందర్భంగా సమయంలో చనిపోయిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు రెండు నిమిషాల మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్ రెడ్డి, లక్ష్మారెడ్డి, ఉపేందర్, రాజు, రామచంద్రం, మనోహర్, విష్ణు, బిక్షపతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దేవరకద్ర ఎమ్మెల్యే కుటుంబాన్ని పరామర్శించిన బిఎంఆర్



తాండూర్ సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి:-

మహబూబ్ నగర్ జిల్లా దేవకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసుదన్ రెడ్డి కుటుంబాన్ని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పరామర్శించారు. ఆదివారం రోజు మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలోని చిన్న చింతకుంట మండలం దమగ్నాపూర్ గ్రామంలోని ఎమ్మెల్యే గవినోళ్ల మధుసుదన్ రెడ్డి తండ్రి గవినోళ్ల క్రిష్ణా రెడ్డి దశదినకర్మ కార్యక్రమానికి తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరై అయన కుటుంబ సభ్యులను ఓదార్చి



సానుభూతి ప్రకటించారు. అనంతరం మాజీ మంత్రి జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతా రెడ్డి ఇటీవల స్వర్గస్తులైనారు అట్టి విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాజీ మంత్రి లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ఏఎంసి చైర్మన్ కు ఘన సన్మానం



జగదేవపూర్, సెప్టెంబర్15(ప్రజాజ్యోతి)

గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డికి సభ్యులు హరినాథ్ గుప్త కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవిందర్ రెడ్డి నాయకులు గుబ్బ శ్రీనివాస్, గజ్వేల్ కు చెందిన మార్కెట్ కమిటీ సభ్యులను జగ్దేవ్ పూర్ మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ పాత్రికేయులు సయ్యద్ మునీర్ ఆదివారము రోజున శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆర్య వైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో సాయికృప విద్యార్థుల ప్రతిభ




ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :

కొండపాక మండల పరిధిలోని దుద్దెడ గ్రామానికి చెందిన సాయి కృప స్కూల్ విద్యార్థులు కరాటేలో ప్రతిభ చూపి సత్తాను చాటారు. ఆదివారం కరీంనగర్ లో జరిగిన కటాస్ అండర్ -12 ఆల్ ఇండియా ఓపెన్ ఛాంపియన్షిప్ లో సాయికృప పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న అభిజ్ఞ, నిరూపం గౌడ్ గోల్డ్ మెడల్, అవంతిక సిల్వర్ మెడల్ గెలుచుకోగా ఆరో తరగతి చదువుతున్న అస్మిత కాంస్య పథకాన్ని కైవసం చేసుకుంది. జాతీయస్థాయి కరాటేలో ప్రతిభ చూపిన విద్యార్థులను సాయికృప ప్రిన్సిపల్ వనజ, పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



బషీరాబాద్ సెప్టెంబర్15 ప్రజా జ్యోతి

బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామానికి చెందిన సంకుర్ రాములు మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న జీవన్గి గ్రామానికి చెందిన తలారి మున్నప్ప అంత్యక్రియల కోసం 5000 రూపాయల ఆర్థిక సహాయం మృతుని కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉరెడి అనంతప్ప, ఆర్ఎంపీ డాక్టర్ చంద్రశేఖర్, మున్నప్ప, నాగప్ప, జగదీష్,వెంకటప్ప, రాములు, నర్సింలు,పోషప్ప, తదితరులు పాల్గొన్నారు

# నాణ్యతలేని మొక్కజొన్న పంట



-దంటు సన్నం బుట్ట సన్నం రైతు నోట్లో సున్నం...

-నాసిరకం విత్తనాల వల్ల పంటపై పెట్టిన పెట్టుబడి ఆగమాగం...

-మొక్కజొన్న సీడ్ కంపెనీ పై ప్రభుత్వం తగ్గిన చర్యలు తీసుకోవాలి.

-తన గోస వెళ్లబుచ్చుకున్న రైతు బక్కని నరసింహులు.

నవాబుపేట్ సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి)

రైతు విత్తనాల మీద అవగాహన లేక ఫర్టిలైజర్ షాపు యజమానులు ఏది ఇస్తే అదే రైతులు తీసుకొని మోసపోతున్న సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. అధిక దిగుబడి కోసం ఎదురు చూస్తున్న రైతులకు నిరాశ మిగులుతుంది...? పంట పొలం పైన అధిక మోతాదులో పెట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చే సమయంలో దిగుబడి రాకపోతే ఆ రైతు యొక్క పరిస్థితి ఏంటి...? అప్పులు చేసి పంటలు పండిస్తుంటే నోటి దగ్గరికి వచ్చిన అన్నాన్ని లాక్కుంటున్నట్లు ఉన్నా నకిలీ విత్తనాల పరిస్థితి ఏంటి...? తాజాగా వికారాబాద్ జిల్లా నవబుపేట్ మండల పరిధిలో ఓ రైతు గోస వెలుగులోకి వచ్చింది. వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల పరిధిలోని చిడిగిద్ద గ్రామానికి చెందిన బక్కని నరసింహులు రైతు పంట పొలంలో మొక్కజొన్న నకిలీ విత్తనాలు వచ్చాయని ఆ రైతు ఆరోపించారు. చిడిగిద్ద గ్రామానికి చెందిన బక్కని నర్సింహులు తెలిపిన వివరాల ప్రకారం... ఎప్పటిలాగే ఈ సంవత్సరం కూడా తన పంట పొలాలలో ఒక ఎకరా పొలంలో మొక్కజొన్న విత్తనం సిపి 858 విత్తనాన్ని విత్తుకోవడం జరిగిందన్నారు. విత్తనం విత్తినది మొదలుకొని నేటి వరకు ఎరువులతో కలుపులతో అధిక పెట్టుబడులు పెట్టి పంట ఏపు కోసం ఎదురుచూస్తుండగా నిరాశ ఎదురయిందని పేర్కొన్నారు. మొక్కజొన్న దంటు ఎంత ఎరువులు వేసిన సన్నగా ఉండటంతో అనుమానం వచ్చిందని అన్నారు. దంటుకు రావలసిన బుట్ట కూడా మరి సన్నగా ఉండటంతో మొక్కజొన్న సీడ్ డిస్ట్రిబ్యూటర్ను సంప్రదించాలని తెలిపారు. మొదటగా సంస్థ పరిష్కరిస్తామని వచ్చిన డిస్ట్రిబ్యూటర్లు కూడా నేడు ఫోన్ చేస్తే సరైన సమాధానం లభించడం లేదన్నారు. నాణ్యతలేని విత్తనాలు ఇచ్చి దిగుబడి రాకుండా పెట్టిన పెట్టుబడి కూడా లేకుండా నష్టం వాటిల్లుతుందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ఎకరా మొక్కజొన్న పై సుమారు 18000 నుంచి 25 వేల వరకు ఆ పొలం కు మొత్తం ఖర్చు చేయడం జరిగిందన్నారు. విత్తనాలు విత్తనది మొదలుకొని ఎన్నో ఆశలు పెట్టుకున్న మొక్కజొన్న పంటపై ఈ విధమైన నిరాశ ఎదురవుతదని కలలో కూడా అనుకోలేదని పేర్కొన్నారు. ఈ నాసిరకం విత్తనాల వల్ల దంటు సన్నగా ఉండటం బుట్ట సన్నగా ఉండటం వల్ల ఇలాంటి విత్తనాలు ఇంకా ఎంతమంది అయితే వారి పంట పొలాల్లో వేశారో మా అందరి నోట్లో సున్నం కొట్టినట్లు ఉందని ఆరోపించారు. పంటపై వెచ్చించిన వ్యయం లాభం లేని స్థితిలో నేడు ఆగమై పోవడం జరిగిందన్నారు. ఇలాంటి నాసిరకం విత్తనాలు మార్కెట్ లోకి వస్తుంటే అధికారులు కూడా తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులు స్పందించి మొక్కజొన్న కంపెనీ పై విచారణ జరిపించి తగిన న్యాయం చేకూర్చాలని అన్నారు. ఇప్పటివరకు పెట్టిన పెట్టుబడి లేక పంట చేతికి రాక ఆగమైన స్థితిలో ఉన్న పంట పొలానికి ప్రభుత్వం తగిన న్యాయం చేకూర్చాలని ఆరోపించారు.



# బిజెపి కోఆర్డినేటర్ వడ్ల నందు పలు గ్రామాలలో వినాయక పూజలో పాల్గొన్నారు





మోమిన్ పేట్ సెప్టెంబర్ 15) ప్రజాజ్యోతి)

మోమిన్ పేట్ మండలం మేకవనంపల్లి, బూర్గుపల్లిలో కొలువుదీరిన గణనాధులను దర్శించుకున్న బిజెపి నాయకులు. ఈ కార్యక్రమంలో మా శారద హాస్పిటల్ డైరెక్టర్ కొప్పుల రాజశేఖర్, నియోజకవర్గ బిజెపి కోఆర్డినేటర్ వడ్ల నందు, వికారాబాద్ పట్టణ పార్టీ అధ్యక్షులు నరోత్తం రెడ్డి, మోమిన్ పేట్ మండల బీజేవైఎం అధ్యక్షులు ఆశిరెడ్డి, మర్పల్లి మండల పార్టీ అధ్యక్షులు రమేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచులు యాదవ రెడ్డి, యాదగిరి, శ్రీను, ఆనంద్, మర్పల్లి మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర లక్ష్మణ్, రామ్ మైపాల్ రెడ్డి, పాశం అంజన్న, యువనాయకులు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన గణేష్ నిమజ్జనోత్సవం



-ఎస్సై విఠల్ రెడ్డి నేతృత్వంలో భద్రత ఏర్పాట్లు

తాండూర్ సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి:-

ఈనెల 7న కొలువు తీరిన గణనాథులు తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు అందుకున్న తదుపరి గంగమ్మ ఒడిలోకి చేరారు. ఆదివారం రోజు మండలంలోని పలు గ్రామాలలో నిమజ్జోత్సవ కార్యక్రమాన్ని ప్రశాంతంగా ముగిసింది ముగించారు. తాండూరు డిఎస్పి బాలకృష్ణ రెడ్డి, సిఐలు అశోక్, సంతోష్ కుమార్ ల ఆదేశాల మేరకు పోలీసు భద్రత మధ్య నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. తాండూర్ మండలంలోని పలు గ్రామాలలో జరిగిన గణేష్ నిమజ్జోత్సవ ఏర్పాట్లపై కరణ్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి నేతృత్వంలో పోలీసు భద్రత మధ్య ఏ విధమైన ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా నిమజ్జనోత్సవ కార్యక్రమాన్ని ప్రశాంతంగా ముగించారు. అలాగే మండలంలోని అంతారం గ్రామంలో జరిగిన నిమజ్జనోత్సవ కార్యక్రమంలో మహిళలు నృత్యాలు చేస్తూ కోలాహలంగా నిమజ్జనోత్సవం కార్యక్రమం సాగింది. అంతారం పెద్ద చెరువు వరకు శోభ యాత్ర ప్రశాంతంగా తరలి వెళ్ళింది. ఇట్టి కార్యక్రమానికి సహకరించిన ప్రజా ప్రతినిధులకు వినాయక మండపాలా నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.



# డిప్యూటీ సి ఎం భట్టి విక్రమార్కకు అరుదైన గౌరవం

-నోబెల్ శాంతి శిఖరాగ్ర సమావేశానికి ఆహ్వానం



నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి 15 సెప్టెంబర్ :

ఈనెల 18 నుంచి 21 వరకు మెక్సికో దేశంలోని న్యూవోలియోన్ లోని మొంటెర్రో నగరంలో జరుగనున్న 19వ ప్రపంచ నోబెల్ శాంతి శిఖరాగ్ర సమావేశానికి హాజరు కావాల్సిందిగా రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లును నిర్వాహకులు ఆహ్వానించారు. ప్రగతి కోసం శాంతి అనే ప్రధాన అజెండాతో సమావేశాలు జరుగనున్నాయని, ఈ 200వ వేడుకలో నోబెల్ గ్రహీతలు, ప్రపంచ శాంతి న్యాయవాదుల సామూహిక విజ్ఞానాన్ని ఉపయోగించుకోవడమే లక్ష్యంగా సమావేశాలు నిర్వహించనున్నామని, ఒత్తిడిలో కూడిన ప్రపంచ సమస్యల పరిష్కారానికి కార్యాచరణ వ్యూహాలను ఈ శిఖరాగ్ర సమావేశంలో రూపొందిస్తామని ఆహ్వాన పత్రికలో పేర్కొన్నారు.

# బడుగుల పార్టీ కాంగ్రెస్



-మండల అధ్యక్షులు మల్లేష్ గౌడ్

-గాంధీ భవన్ కు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



కొల్చారం ( ప్రజాజ్యోతి )

తెలంగాణ ప్రదేశ్ కమిటీ అధ్యక్షులుగా బాధ్యతలు చేపడుతున్న బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ప్రమాణ స్వీకార మహోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ పిలుపుమేరకు ఆదివారం గాంధీభవన్ కు బయలుదేరుతున్నామని కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల నాయకుడు బిసి బిడ్డ మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా బాధ్యతలు చేపడుతున్నందుకు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, సోనియాగాంధీకి రాహుల్ గాంధీకి కొల్చారం మండలంలోని బీసీల అందరం మండల కాంగ్రెస్ పార్టీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాలకు చేయూతనిచ్చే పార్టీ అని పేర్కొన్నారు. యావత్ భారతదేశం లోనే అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ఉండడం రాష్ట్ర బాధ్యతలను బీసీ బిడ్డ మహేష్ కుమార్ గౌడ్ కు ఇవ్వడం బీసీ ఎస్సీ ఎస్టీ ఓసి వర్గాలకు సముచిత న్యాయం కల్పించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని నేడు బడుగు బలహీన వర్గాలకు చెందిన బీసీ బిడ్డ మహేష్ కుమార్ గౌడ్ కు టీపీసీసీ అధ్యక్షులుగా చేపడుతుండడమే నిదర్శనమని రాబోవు కాలంలో బీసీ ఎస్టీ ఓసీలమంతా ఏకతాటిపై వచ్చి రోజురోజుకు కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి రాబోవు కాలంలో సమిష్టిగా కృషిచేసి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడటమే లక్ష్యంతో పాటు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ జెండా గ్రామ గ్రామాన ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోహినొద్దిన్, మండల కాంగ్రెస్ ట్రెజరర్ చందాపురం మధుసూదన్ రెడ్డి, అప్పాజీపల్లి పోతంశెట్టిపల్లి మాజీ సర్పంచులు నాయిని వెంకట్ గౌడ్ (గజిని) గద్దమీది నాగరాణి నర్సింలు. ఓబీసీ సెల్ స్టేట్ సెక్రటరీ మురళీధర్ పంతులు. మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొంగోడు కుమార్ గౌడ్. కొంగోడ్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ గంప లక్ష్మయ్య. చిన్నగన్పూర్ పిఎసిఎస్ చైర్మన్ నాగయ్య. చిన్న ఘనపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు అశోక్. యువజన కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ . జలాల్పూర్ ఉపసర్పంచ్ పాండు యాదవ్. చిన్నగన్పూర్ మాజీ సర్పంచ్ లక్ష్మీపతి. సీనియర్ నాయకులు పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి చేయూత




అడ్డాకుల, సెప్టెంబర్ 15 ( ప్రజా జ్యోతి)

అడ్డాకుల మండలంలోని కందూరు గ్రామానికి చెందిన సిద్దుల తిరుపతయ్య అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిజెపి సీనియర్ నాయకులు, మాజీ జిల్లా అధికార ప్రతినిధి మున్నూరు రమేష్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలుపుతూ తిరుపతయ్య కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కాటవరం శంకర్, నాయకులు కొత్త లక్ష్మయ్య, బాల బుచ్చన్న , శివాజీ, జంగం యాదయ్య. జంగం హనుమండ్లు, జంగం సుందరయ్య, కనిమెట్ట బుచ్చన్న, చంద్రన్న, కులపెద్దలు పాల్గొన్నారు.

## పవిత్ర యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

అందోలు, సెప్టెంబరు15 (ప్రజాజ్యోతి):

అందోలు-జోగిపేట మున్సిపల్ పరిధిలోని 1వ వార్డులో పవిత్ర యూత్ ఆధ్వర్యములో ఆదివారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 16 పిట్ల భారీ గణనాథునికి పట్టణ వాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాల్లో జోగిపేట మున్సిపల్ కౌన్సిలర్ ప్రవీణ్ కుమార్, కోరబోయిన నాగరాజ్ (నాని), బిఆర్ఎస్ నాయకులు కో ఆప్షన్ మెంబర్ ఫైజల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొశికె రాజశేఖర్, చిట్యాల మధు, అనీల్, మురళీ, జుట్టు ప్రవీణ్, డాకూరి చిన్న, పట్టణ వాసులు, ఆకుల నాగయ్య, పవిత్ర యూత్ నాయకులు ఆకుల నందు, బన్ను, శివ, చింటు, వికాస్, మోహన్ శ్రీశైలం, పట్టణ మహిళలు, యువకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వట్టెం వెంకన్న సన్నిధిలో జిల్లా కలెక్టర్



**నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి 15 సెప్టెంబర్ :**



నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ ఆదివారం వట్టెం శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకున్నారు.దేవస్థాన పాలకమండలి తరఫున సందడి ప్రతాపరెడ్డి,సందడి దేవేందర్ రెడ్డి కలెక్టర్ కు ఆలయ ముఖ ద్వారంలో స్వాగతం పలికారు. దేవస్థానం ప్రధాన అర్చకులు ప్రసాద్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజలలో కలెక్టర్ పాల్గొన్నారు.అనంతరం అర్చక బృందం కలెక్టర్ కు శేష వస్త్రాలు,తీర్థ ప్రసాదాలు ఆశీర్వచనాలు అందించారు.దాదాపు రెండు గంటల పాటు దేవస్థాన పరిసరాల్లో గడిపిన కలెక్టర్ వెంకన్న సన్నిధి ప్రకృతి రమణీయమని అహ్లాదకర వాతావరణంలో ఆధ్యాత్మిక కేంద్రంగా రూపుదిద్దుకోవడం జిల్లాకే గర్వకారణమని అన్నారు.

# దస్తావేజు లేఖరుల సంఘం ఎన్నిక



**నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి 15 సెప్టెంబర్:**

నాగర్ కర్నూలు జిల్లా దస్తావేజు లేఖరుల సంఘం ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని ఆ సంఘం నాయకులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా పి. పార్థసారథి,ఉపాధ్యక్షులుగా వి.హరికృష్ణ,ఆర్ మధు,జనరల్ సెక్రెటరీగా,ఎండి. అన్వర్,జాయింట్ సెక్రటరీలుగా కృష్ణ, పరశు రాములు,వి. భరత్,హాఫీజ్,ట్రెజరర్ గా రఘు,ఈసీ మెంబర్లుగా ఆంజనేయులు గౌడ్, సురేందర్ రావు,రవి,మౌలానా ఎన్నికయ్యారు.

# కార్యకర్తకు అండగా బి ఆర్ ఎస్





**-పార్టీ ఇన్సూరెన్స్ చెక్కులను అందజేసిన మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి**

**మెదక్ ప్రజాజ్యోతి :**

మెదక్ మండలం రాజ్ పల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ అన్న మార్గం సిద్దిరాములు మరియు హవెలిఘనపూర్ మండలం షమ్నాపూర్ గ్రామానికి చెందిన సిద్దిరాములు ఇటీవల ప్రమాదవశాస్తూ పిడుగు పడి చనిపోయారు.ఈ ఇద్దరు బిఆర్ ఎస్ పార్టీ మెంబర్షిప్ ఇన్సూరెన్స్ చేశారు, నామిని అయిన సిద్దిరాములు భార్య మార్గం రాధమ్మ,చెట్ట బోయిన సిద్దిరాములు భార్య బాలమణి ఈ ఇద్దరికీ 2 లక్షల చొప్పున రూ. 4,00,000/- బిఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును వారి ఇంటికి వెల్లి ఆదివారం నాడు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కార్యకర్త కుటుంబానికి పార్టీ ఇన్సూరెన్స్ చెక్కు కొండత భరోసా నిస్తుందని అన్నారు. పార్టీ కార్యకర్త చనిపోతే రెండు లక్షల రూపాయల బీమా అందిస్తున్న ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు.ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు ఎం లావణ్య రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ మార్గం ఆంజనేయులు,మెదక్ పిఏసిఎస్ చైర్మన్ హన్మంత్ రెడ్డి, హవెలిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి,షమ్నాపూర్ మాజీ సర్పంచ్ లింగం, నాయకులు కిషన్ గౌడ్,ఎలక్షన్ రెడ్డి, నవీన్,రాములు, జహంగీర్,రాంరెడ్డి, రవీందర్ రెడ్డి, రవి, దుర్గయ్య, కిష్టయ్య గౌడ్, సిద్దయ్య,వినయ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ లో జెండా ఆవిష్కరించనున్న వ్యవసాయ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి

**-అనివార్య కారణాలవల్ల కె. కేశవరావు ప్రభుత్వ సలహాదారు పర్యటన రద్దు**

**-మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ ప్రజాజ్యోతి :**



ప్రజా పాలన దినోత్సవ ఏర్పాట్లు పగడ్బందీగా నిర్వహిస్తున్నట్లు సమీకృత కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున వ్యవసాయ కమిషన్ చైర్మన్ .ఎం. కోదండ రెడ్డి పతాక ఆవిష్కరణ చేయనున్నట్లు ప్రభుత్వ ఆదేశాలు కలవని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజా పాలన దినోత్సవం గురించి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఒక ప్రకటన విడుదల చేస్తూ సెప్టెంబర్ 17 మంగళవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం వేడుకలకు గౌరవ ముఖ్య అతిథి ప్రభుత్వ సలహాదారు డాక్టర్. కే .కేశవరావు పతాక ఆవిష్కరణ గలదని గతంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక ప్రకటన ద్వారా తెలపడం జరిగిందని వివరించారు. అనివార్య కారణాలవల్ల కే కేశవరావు పర్యటన రద్దు అయిందని , ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయ కమిషన్ చైర్మన్ ఎం కోదండ రెడ్డి మెదక్ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో సెప్టెంబర్ 17 మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా పతాక ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా హాజరవుతారని, అనంతరం ముఖ్యఅతిథి సందేశం, ఉంటుందన్నారు. ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమానికి విచ్చేసే ఆహ్వానితులకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్నీ ఏర్పాట్లు చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు.

# అన్నదానం మహాదానం

**-వినాయకుడిని దర్శించుకున్న రాష్ట్ర సెట్విన్ ఛైర్మన్**

**-గిరిధర్ రెడ్డి పార్లమెంట్ సీనియర్ నాయకులు ఇంచార్జ్ డాక్టర్ ఉజ్వల్ రెడ్డి**

**జహీరాబాద్, సెప్టెంబర్ 15( ప్రజా జ్యోతి న్యూస్ )**

ఆదివారం పట్టణములో అన్నదానం మహాదానం గొప్పదని రాష్ట్ర సెట్విన్ ఛైర్మన్ యన్.గిరిధరు రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ ఉజ్వల్ రెడ్డి అన్నారు. పట్టణంలోని ఆదివారం నాడు గడి, హమాలి కాలోని, నాగులకట్ట, హౌసింగ్ బోర్డు, శాంతినగర్ తదితర పలు ప్రాంతాల విధుల్లో ప్రతిష్ఠించిన గణనాథు లను శివాలయం తదితర ప్రాంతాల్లో ప్రతిష్ఠించిన వినాయకులను వారు సందర్శించడంజరిగింది అనంతరం మండపాల నిర్వహకులు వారిని ఘనంగాసన్మానించారు.



వారి వెంట టీఎస్ఐడీసి మాజీ ఛైర్మన్ తన్వీర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, యువజన, యన్ ఎస్ యు ఐ, అదేవిధంగా పార్టీ నాయకులు, అభిమానులు తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో రాయిలపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు

**కౌడిపల్లి ప్రజా జ్యోతి సెప్టెంబర్ 15**



సంగారెడ్డి జిల్లా భానూరు లో ఆదివారం జరిగిన పవర్ డ్రాగన్ షూటోకెన్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా వాళ్ళు నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో కౌడిపల్లి మండలం రాయిలపూర్ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలవిద్యార్థులు అండర్ 14కాటాస్ విభాగంలో ముగ్గురు ధనుశ్రీ , పల్లవి ,భావన గోల్డ్ మెడల్ ఇద్దరు అర్చన, కృష్ణవేణి సిల్వర్ మెడల్ ఇద్దరు మనోజ్ రాజ్,ప్రవీణ్ బ్రౌన్ మేడల్స్ సాధించి ఘన విజయం సాధించారు. అంతేకాకుండా అండర్ 14 విభాగంలో టీం ఛాంపియన్ షిప్స్ కూడా కైవశం చేసుకొని ఛాంపియన్షిప్ ట్రోఫీ సాధించారు. వీరు గత రెండు సంవత్సరాలుగా స్థానిక ఉన్నత పాఠశాలలో కరాటే మాస్టర్ భూపాల్ గారి వద్ద శిక్షణ పొందుతున్నారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను నిహాన్ షటోకాన్ కరాటే క్లబ్ ఆఫ్ ఇండియా చీఫ్ రవీందర్ కుమార్,చైర్మన్ గోపాల్ యాదవ్, టోర్నమెంట్ ఆర్గనైజర్ లక్ష్మణ్ యాదవ్,గెలుపొందిన విద్యార్థులను మేడిల్స్, సర్టిఫికెట్స్ చాంపియన్షిప్ ట్రోఫీ అందించి వారిని అభినందించారు. గవర్నమెంట్ స్కూల్ విద్యార్థులకు ప్రోత్సాహం ఉంటే రాష్ట్రస్థాయి కాదు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో కూడా మెడిల్స్ సాధిస్తారని పీడీ రాథోడ్ ప్రతాప్ సింగ్, కౌడిపల్లి సీనియర్ కరాటే మాస్టర్ సంతోష్ కుమార్ తెలిపారు. రాష్ట్రస్థాయిలో గెలుపొందినందుకు రాయిలపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లవీన జ్యోతి, పిఈటి కృష్ణగౌడ్, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

# కోడిపందాల స్థావరాలపై పోలీసుల దాడులు

**-పదిమంది పై కేసులు-పరారీలో మరికొందరు**

**-డి ఎస్ పి బుర్రి శ్రీనివాస్**

**నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి 15 సెప్టెంబర్:**




బిజినపల్లి మండలం మంగనూరు శివారులోని చింతలబండ అటవీ ప్రాంతంలో కోడిపందాలు నిర్వహిస్తున్న స్థావరాలపై ధాడులు నిర్వహించినట్లు డిఎస్పి బుర్రి శ్రీనివాస్ తెలిపారు. నిర్మానుష్యంగా ఉన్న ప్రాంతంలో దాదాపు 30 మంది వ్యక్తులు కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు స్థావరాలపై ధాడులు నిర్వహించి పదిమంది నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నామని ప్రధాన నిర్వహకుడు చేగుంటకు చెందిన గంటల నరేష్ సంఘటన స్థలం నుంచి తప్పించుకున్నాడని డీఎస్పీ తెలిపారు.ఈ దాడుల్లో 17 బైకులు,ఎనిమిది మొబైల్ ఫోన్లు,నాలుగు పందెం కోళ్ళు,13వేల నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందని,కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ వెల్లడించారు.ఈ దాడుల్లో సి ఐ.కనకయ్య గౌడ్,ఎస్ ఐ. నాగ శేఖర్,తిమ్మాజి పేట ఎస్ ఐ. నరేందర్ రెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనం శాంతియుతంగా జరుపుకోవాలి సిఐ దస్రు నాయక్





**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి సెప్టెంబర్15:**

నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండల పరిధిలోని నిడ్జింత గ్రామంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా సిఐ దస్రు నాయక్, ఎస్ఐ రామ్ లాల్ గణేష్ మండపాల నిర్వాహకులతో,గ్రామ యువకులతో గణేష్ నిమజ్జనం చేసే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ సందర్భంగా సిఐ గారు మాట్లాడుతూ.. గణేష్ నిమజ్జనం చేసే సమయంలో యువకులు శాంతియుతంగా జరుపుకోవాలని, మద్యపానం సేవించరాదని, భక్తి శ్రద్ధలతో శోభాయాత్ర నిర్వహించుకోవాలని, నిమజ్జనానికి ముసలి వాళ్ళు, చిన్నపిల్లలు దూరంగా ఉండే విధంగా చూసుకోవాలని నిమజ్జనం చేసే సమయంలో చెరువు దగ్గర పెద్దవాలు ఉండి జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.

# సమాజంలో కనిపించే దేవుళ్ళు మన గురువులు

**-లయన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ భీమా అధ్యక్షులు లయన్ డివిచారి**




**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి):**

ఉపాధ్యాయ దినోత్సవ వారోత్సవాల సందర్భంగా ఆదివారం హైదరాబాద్ లో నాగోల్ లోని పిబిఆర్ కన్వెన్షన్ హాల్లో లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ 320 A ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వారోత్సవాల సందర్భంగా “ఆచార్యదేవోభవ” కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కోటేశ్వరరావు, వైస్ గవర్నర్ డాక్టర్ మహేంద్ర కుమార్ రెడ్డి,రీజియన్ చైర్ పర్సన్ శ్రీనివాస్,జోన్ చైర్పర్సన్ శివ శ్రీనివాస్ పాల్గొన్నారు. కార్యక్రమంలో డి వి చారి మాట్లాడుతూ మన తలరాత రాసేది బ్రహ్మదేవుడైతే మన జీవితాలను తీర్చిదిద్దేవారే ఉపాధ్యాయులు గురువులు.. అటువంటి ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించడం లయన్స్ క్లబ్ కు ఎంతో గర్వకారణం అన్నారు. మొత్తం 80 క్లబ్బుల నుంచి నూటయానబైమంది ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి మెమొంటోలు అందించారు . కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ భీమా నుంచి ఉత్తమ ఉపాధ్యాయులుగా నరసింహ రెడ్డి, కుమార్ విభీషణ్ లను ఎంపిక చేసి, శాలువాతో సన్మానం చేసి మెమొంటోలు అందజేశారు. ఇట్టి కార్యక్రమాల్లో మక్తల్ భీమా క్లబ్ కార్యదర్శి బి శ్రవణ్ కుమార్ రెడ్డి ,డిస్టిక్ కో ఆర్డినేటర్ బి అంబదాస్ రావు పాల్గొన్నారు.

# గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి

**-వినాయకుడి లడ్డూ వేలం పాట రూ.రెండు లక్షల 50 వేల ఒక్క రూపాయి**

**-పాత్లవత్ జ్యోతి, రాము నాయక్**



**నందిగామ, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):**

నందిగామ మండలం చాకలిదాని గుట్ట గ్రామపంచాయతీలో వినాయకుడి లడ్డూ వేలం పాట నిర్వహించారు. నీవా నేనా అన్న పోటీగా వేలంపాటలో చివరి వరకు చాకలిదానిగుట్ట యువ నాయకుడు పాత్లవత్ రాము నాయక్, జ్యోతి రెండు లక్షల 50 వేల ఒక్క రూపాయికి కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ విఘ్నాలను తొలగించే ఆదిదేవుడు విఘ్నేశ్వరుడని ఆయనను భక్తిశ్రద్ధలతో పూజిస్తే మనం తెలిసే తెలియక చేసిన దోషాలను తొలగించి కుటుంబంలో సుఖశాంతులను నింపుతాడని అన్నారు. గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నారు.

## ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనోత్సవం జరుపుకోవాలి



సంగారెడ్డి సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి)

రాయికోడ్ మండల పరిధిలోని కంజమల్ పూర్ లో వినాయక చవితి నిమజ్జోత్సవంలో భాగంగా గ్రామ వినాయక నిర్వాహకుల కమిటీ సభ్యులకు, మాటూర్ గ్రామస్తులకు స్థానిక ఎస్సై నారాయణ పలు సూచనలు చేశారు. మండలంలో వినాయక నిర్వాహన కమిటీ సభ్యులు నిమజ్జోత్సవం ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరేష్, మాటూరు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మక్సుద్, శ్రీపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైన్స్,బార్లతో పాటు బెల్ట్ షాప్ లను కూడా బంద్ చెయ్యాలి

-సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమ మహేష్

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి )



వినాయక్ నిమజ్జనం సందర్భంగా ప్రభుత్వం ఈ నెల 17,18 నాడు వైన్ షాప్,బార్లను బంద్ చెయ్యాలని ఆదేశాలు జారీ చెయ్యడం మంచిదని కానీ ఆ రోజు మందు బెల్ట్ షాప్ లలో దొరుకుతుందని దీని వల్ల ప్రభుత్వ ఉద్దేశ్యం నెరవేరదు కావున బెల్ట్ షాపులను కూడా బంద్ చెయ్యాలని సీపీఐ డిమాండ్ చేస్తుందన్నారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఏక్సైజ్ డిపార్ట్మెంట్, పోలీస్ డిపార్ట్మెంట్ లు కనీసం మన నియోజకవర్గ లోనైన బంద్ చెయ్యాలని పత్రిక ప్రకటన ద్వారా కోరారు.

## లడ్డూను మూడు లక్షల 64 వేలకు దక్కించుకున్న శ్రీశైలం కుటుంబం



శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనిగచ్చిబౌలి డివిజన్ పరిధిలోని లక్ష్మీ విహార్ ఫేస్ లో నెలకొల్పిన గణేష్ మండపం వద్ద ఏర్పాటుచేసిన లడ్డు యాక్షన్ లో లక్ష్మీ విహార్ ఫేస్ వన్ కు చెందిన ఎం.శ్రీశైలం మూడు లక్షల 64 వేల రూపాయలకు వేలం పాటలు దక్కించుకున్నారు..కార్యక్రమంలో శ్రీశైలం తో పాటు ఆయన కుటుంబ సభ్యులు సువర్ణ, సందీప్, నిహారిక, సాయి ప్రియ, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# దండాలయ్యా - ఉండ్రాలయ్యా - మీ అండాదండా ఉండాలయ్యా సందడిగా నవరాత్రి వేడుకలు





-డివిజన్ అధ్యక్షుడు, పద్మా నగర్ ఫేస్-2 రింగ్ రోడ్ ప్రెసిడెంట్ దేవరకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి )

రాష్ట్రవ్యాప్తంగా గణేశ్ నవరాత్రి వేడుకల సందడి కొనసాగుతోంది. గణపతి బప్పా మోరియా నామస్మరణతో ఊరూవాడా మారుమోగుతున్నాయి. రంగురంగుల విద్యుత్ కాంతులతో అందంగా అలంకరించిన మండపాల్లో కొలువుదీరిన గణనాథులు, విశేష పూజలందుకుంటున్నారు. అయితే 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని పద్మా నగర్ ఫేస్-2 రింగ్ రోడ్ లో స్థానిక డివిజన్ అధ్యక్షుడు, కాలనీ ప్రెసిడెంట్ దేవరకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద విఘ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నా యి. ఆదివారం అన్నదాన కార్యక్రమం లో భాగంగా ఏర్పాటు చేసిన మహిళలచే కోలాటం, శ్రీకృష్ణ భజన మండలి వారు ఆలపించిన భక్తి గీతాలు అందర్నీ భక్తి పరవశంలో ముంచేశాయి. ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కేయం గౌరీష్ ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు గౌరీష్ ని సాల్వతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు సంజయ్ కుమార్, భాస్కర్ గౌడ్, శ్రీనివాస్ జైన్, మల్లారెడ్డి, దుర్గా రెడ్డి, గణేష్, చారి, నాగు, వీరేష్, నరసింహ, దుర్గాప్రసాద్, రవి, బాంబే శ్రీను, బుచ్చిరెడ్డి, నాగేశ్వరరావు, కృష్ణం నాయుడు, శోభారాణి రాజేశ్వరి, స్వప్న, సంగీత, స్వరూప, రాణి, కళ్యాణి, దుర్గ, భార్గవి, దీపిక తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి దామోదర్ వీరాభిమాని లడ్డు వేలం 50,000 నగదు అందజేత

సంగారెడ్డి సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి)



మండల కేంద్రమైన రాయికోడ్ లోని శ్రీ రుక్మిణి పాండురంగ దేవాలయం లో వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతిష్ఠించిన వినాయకుని గత సంవత్సరంలో వినాయకుని లడ్డు వేలంలో దామోదర్ రాజనర్సింహ వీరాభిమాని గ్రామ కాంగ్రెస్ పార్టీ వినయ్ కుమార్ హెూరాహెూరీగా జరిగిన లడ్డువేలంలో 50,000 వేలకు దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దామోదర్ రాజనర్సింహ అందోల్ ఎమ్మెల్యేగా గెలిచి, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి దామోదర్ రాజనర్సింహ మంత్రిగా ఉండాలని ఆనాడు కోరుకున్నానని అన్నారు. దామోదర్ రాజనర్సింహ ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవి రావడంతో సంతోషంగా ఉందని అన్నారు. కావున శ్రీ పాండురంగ దేవాలయంలో వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఈరోజు వినాయక కమిటీ నిర్వాహకుల సభ్యులకు గత సంవత్సరంలో వేలంపాటలో లడ్డు దక్కించుకున్న 50 వేలు రూపాయలు ఇచ్చినారు. సందర్భంగా వినయ్ కుమార్ మాట్లాడుతూ.. వినాయకుడి ఆశీస్సులతో రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ చల్లగా ఉండాలని, ఉన్నత పదవుల్లో కొనసాగాలని ఆదివారం వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ పాండురంగ వినాయక కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు ఉన్నారు.

# వినాయక మండపాలను దర్శించుకున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి)

వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని భారతి నగర్, రామచంద్రపురం, అమీన్ పూర్ మున్సిపాలిటీ, పటాన్ చెరు మండలం ఇంద్రేశం గ్రామాల పరిధిలో ఏర్పాటుచేసిన వివిధ వినాయక మండపాలను ఆదివారం పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను ప్రారంభించారు. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# కాలుష్య నియంత్రణ పై కిషన్ రావు సేవలు చిరస్మరణీయం






**- ఎంపీ రఘునాధన్ రావు**
**- -కిషన్ రావు సంస్మరణ సభలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసిన రఘునందన్ రావు**
**-కాలుష్య నియంత్రణపై కిషన్ రావు చూపిన దారిలో నడవాలని ప్రజలకు పిలుపు**

పటాన్ చెరు/సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి)

పటాన్ చెరు నియోజకవర్గంలో పరిశ్రమలు విచ్చల విడిగా వెదజల్లే కాలుష్యం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్న తరుణంలో డాక్టర్ కిషన్ రావు నడుము కట్టి ఉద్యమంలో ముందుండి కాలుష్య పీడిత గ్రామా ప్రజలను ఏకం చేసి కాలుష్య నివారణకు ప్రభుత్వాలకు అధికారులకు దిశా నిర్దేశం చేసి కాలుష్య నియంత్రణ తగ్గేవరకు పోరాడిన మహా వ్యక్తిని ఎంపీ రఘునందన్ రావు అన్నారు. ఆదివారం నాడు పటాన్ చెరు పట్టణంలో ఏర్పాటు చేసిన డాక్టర్ కిషన్ రావు సంస్మరణ సభకు ఆయన హాజరై కిషన్ రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ నేను జర్నలిస్ట్ గా ఉన్నప్పటి నుంచి ఆయనతో నాకు మంచి సంబంధాలు ఉండేటివి అని, కిషన్ రావు కాలుష్య సమస్య పై అనేక ఉద్యమాలు చేశారని ఆయనతో కలిసి నేను కూడా పలు మార్లు ఉద్యమాలలో పాల్గొన్నాను అని కిషన్ రావు పర్యావరణవేత్తగా డాక్టర్ గా, విద్యావేత్తగా, గోశాల నిర్వాహకులుగా, రాజకీయ నాయకుడిగా, బహుముఖ ప్రజ్ఞను చాటిన ఘనత డాక్టర్ కిషన్ రావుది అని ఎంపీ రఘునందన్ రావు అన్నారు.మనమందరం ఆయన చూపినా దారి లో నడుస్తూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు మన ఇళ్లలో ప్లాస్టిక్ వాడకము తగ్గించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్,బీజేపి పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి, ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి, రామకృష్ణ, దుర్గ ప్రసాద్, ప్రొఫెసర్ నరసింహా రెడ్డి,మాజీ ఆర్ టి ఐ కమిషన్ సభ్యులు దిలీప్ రెడ్డి. బీజేపీ రాష్ట్ర నాయకులు నరేందర్ రెడ్డి.మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్.మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్. rVSరవి .R.బిక్షపతి. యాకుబ్ . శేషాద్రి . శివ ప్రసాద్ . మోహన్ గౌడ్ . శ్రీనివాస్ గుప్తా జగన్ రెడ్డి, నర్సింహా రెడ్డి. తదితరులు పాల్గొన్నారు .

# మాన్ సూన్ లగ్జరీ సెలూన్ మొదటి శాఖ ప్రారంభం



హైదరాబాద్, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి) :

న్యూఢిల్లీకి చెందిన మాన్ సూన్ సెలూన్ నగరంలో తన మొదటి సెలూన్ ను ప్రముఖ నటుడు తేజ సజ్జా ప్రారంభించారు. కొత్త సెలూన్ లో అందుబాటులో ఉన్న అత్యాధునిక ఫీచర్లు, నాణ్యమైన సేవలపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాన్ సూన్ సెలూన్ ఫ్రాంచైజీ యజమాని అభిషేక్ గుండవరం మాట్లాడుతూ పురుషులు, మహిళలు, పిల్లలకు విస్తృతమైన సౌందర్య సేవలను అందించడానికి ఈ సెలూన్ ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మాన్ సూన్ సెలూన్ ఎండీ శుభి జొహారీ, టెర్రా ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ఎండీ అర్జున్ గుండవరం పాల్గొన్నారు.

# అనారోగ్య బాధితునికి ఆర్థిక సాయం అందజేత

**-ఆపదలోనున్న పేద కుటుంబాలకు చేయూతనిస్తా..**
**-మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్**

యాచారం, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):

మెరుగైన ఆరోగ్యం కోసం అందించిన తన ఆర్థిక సాయంతో అనారోగ్య బాధితుడు అనారోగ్యం నుంచి కోలుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ఆకాంక్షించారు. మాల్ లో నిరుపేద కుటుంబానికి చెందిన హనుమంతుల శివకుమార్ వారం రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. శివకుమార్ అనారోగ్య పరిస్థితిని గమనించిన శ్రీనివాస్ ఎలాగైనా ఆర్థిక సాయం అందజేయాలన్న సంకల్పంతో ఆదివారం శివకుమార్ ను పరామర్శించి రూ. 15 వేలు అందజేశారు. ఆపదలోనున్న కుటుంబాలకు తన వంతు ఆర్థిక చేయూత అందిస్తానని శ్రీనివాస్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్



చిన్నోళ్ల జహంగీర్, పిహెచ్పిఎస్ మండల అధ్యక్షులు దేరంగుల ఈశ్వర్ తదితరులు ఉన్నారు.

# గణపయ్యకు ఘనంగా పూజలు నిర్వహించిన ఆకవరం దంపతులు



అబ్దుల్లా పూర్ మెట్ సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)

శుభోదయ కాలనీ రోడ్ నెంబర్ 1 లో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కొలువైన గణనాథుడు భక్తుల చేత నిత్యం విశేష పూజలు అందుకుంటున్నాడు.ఈ సందర్భంగా ఆదివారం ఆకవరం సౌజన్య,మత్స్యగిరి చారి దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి గణపయ్య ను రంగు రంగుల పుష్పాలతో అందంగా అలంకరించి భక్తిశ్రద్ధలతో మంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పూజా కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు వారు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కృష్ణయ్య చారి, రాములమ్మ,నాగశ్రీ,ఉమా మహేశ్వరి,ధనుష్ చారి,మహి తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేతాజీ నగర్ లోని గణనాథుని దర్శించుకున్న మంచిర్యాల బీసీ సంఘ నాయకులు భగవాన్ దాస్

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో యూత్ ఆధ్వర్యంలో మహా గణనాధుని పూజలు కార్యక్రమంలో పాల్గొన్న మంచిర్యాల జిల్లా బీసీ సంఘం నాయకులు వేముల భగవాన్దాస్ కి ఘనంగా సన్మానము తెలంగాణ బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ మహా గణనాథుని ఆశీర్వాదం అందరి మీద ఉండాలని అందరూ ఆనందంగా జీవించాలని ఐక్యమత్యంతో ఉండాలని భగవంతుని వేడుకున్నారు నేతాజీ నగర్ మేస్త్రి బిల్డర్స్ అసోసియేషన్ అంకంరావు మేస్త్రి, పెద్ద శ్రీనివాస్ మేస్త్రి, మాధవరావు మేస్త్రి, రవి మేస్త్రి, కొండయ్య మేస్త్రి, బ్రహ్మయ్య మేస్త్రి, మరియు మిగతా మేస్త్రి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని ఐక్యమత్యమే మహాబలం అని కాలనీ అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ పెదనాధుని వేడుతున్నారుకాలనీ ఉపాధ్యక్షులు



అధ్యక్షులు రాయుడు, వినాయక స్వామి విగ్రహ దాత సత్యనారాయణ ముదిరాజ్, సత్తెమ్మ, జయా రెడ్డి, రాధా రాణి రెడ్డి,గంగమ్మ, తెలుగు సుభాష్ ముదిరాజ్ యూత్ ప్రెసిడెంట్ డీజే భవన్, రాజు,కే రాము యాదవ్, లవణాచారి, భేరి చంద్రశేఖర్ యాదవ్, శివ ముదిరాజ్, అర్జున్, శ్రీకాంత్ రెడ్డి, రవి నాయక్, నరేష్ నాయక్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు మరమ్మతులు చేయించిన మర్రి రవీందర్ రెడ్డి



మొయినాబాద్ సెప్టెంబర్ 15:(ప్రజా జ్యోతి)

మొయినాబాద్ మండల పరిధిలోని కనకమామిడి హనుమాన్ గుడి నుండి హైవే రోడ్డు వరకు రహదారి రోడ్డు మొత్తం గుంతలమయంగా మారింది. దాంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు, నిత్యం ఆ రోడ్డులో గ్రామస్థుల వాహనాలు రాకపోకలు జరుగుతూ ఉంటాయి,గ్రామస్తులు పెద్ద ఎత్తున్న ఈ దారిలో వెళ్తూ ఉంటారు తద్వారా రోడ్డు గుంతలమయంగా మారింది. ఇది గమనించిన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మర్రి రవీందర్ రెడ్డి తన సొంత ఖర్చులతో మట్టితో గుంతలను పుడ్పించి రాకపోకలకు ఇబ్బందులు జరగకుండా తగిన చర్యలు తీసుకున్నారు

## ముద్దాయి పేట గ్రామంలో అన్నదాన కార్యక్రమము



సంగారెడ్డి జిల్లా ప్రజా జ్యోతి సెప్టెంబర్.15

పుల్కల్ మండల్ వినాయక నవరాత్రుల భాగంగా ఈరోజుముద్దాయి పేట గ్రామంలో అన్నదాన కార్యక్రమము చేస్తున్నారు ప్రతి ఏడు కూడా మహిళలతో కోలాటం చేస్తూవైభవంగా కోలాటంతో రాజరాజేశ్వరి టెంపుల్ వద్ద నుంచి ఊరేగింపు చేస్తూ వినాయకుని ప్రతిష్ట చేయడం జరుగుతుంది అలాగే నిమజ్జనం రోజు కూడా అంగరంగ వైభవంగా వినాయకుని నిమజ్జనం చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో పీజీ శ్రీకాంత్ పడకండి నాగరాజు గట్ల సురేష్ ప్రశాంత్ చారి శ్రీశైలం బండారి సాయి మంగలి సంగమేశ్వర్ మన్నె కృష్ణ మన్నే సంగమేష్ కుమ్మరి కృష్ణ బంగారి నాగరాజు బండారి అనిల్ వడ్ల త్రినాథ్ చారి కొల్లూరి మనోజ్ ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు

## మాధాపూర్ మై హోమ్ లడ్డుకు 29 లక్షలు భారీ ధర

ఉప్పల్ 15 ( ప్రజాజ్యోతి ప్రతినిధి)

మాదాపూర్ మై హోమ్ భుజలో అత్యంత ఖరీదైన లడ్డుమై హోమ్ భుజాలో హోరా హోరిగా సాగిన లడ్డు వేలం పాట. 29 లక్షలకు పలికిన గణనాథుని లడ్డు ఈ వేలం పాటలు ఖమ్మం కు చెందిన కొండపల్లి గణేష్ 29 లక్షలకు సొంతం చేసుకున్న గణనాథుని లడ్డు హైదరాబాద్ మహానగరంలోని అత్యంత ఖరీదైన ధర పలికిన మై హోమ్ బుజ లోనీ గణనాథుని లడ్డు.

## పిల్లల్లో లీడర్ షిప్ క్వాలిటీస్ పెంపొందించాలి

**-కేర్ మోడల్ హైస్కూల్ ప్రిన్సిపాల్ ఆవుల పద్మ**

హైదరాబాద్, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి) :

పిల్లలలో లీడర్ షిప్ క్వాలిటీస్ ను విద్యార్థి దశ నుండే నేర్పిస్తే, భవిష్యత్ లో వారు ఎన్నుకున్న రంగాలలో రాణిస్తారని కేర్ మోడల్ హైస్కూల్ ప్రిన్సిపాల్ ఆవుల పద్మ అన్నారు. తిలక్ నగర్ లోని కేర్ మోడల్ హై స్కూల్ లో ఇన్వెస్టిట్యూర్ సెరిమోనీ ని నిర్వహించారు. క్రమశిక్షణ, ఏదైనా సమస్య వస్తే ఎలా ఎదుర్కోవాలి అనే అంశాలపై పిల్లలకు సెమినార్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. పిల్లలకు బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించి, గెలుపొందిన వారికి క్యాడర్ పదవిని అప్పగించామని తెలిపారు. చిన్నతం నుండే పిల్లలు స్వతహాగా ఆలోచించి, నిర్ణయాలు తీసుకొనేందుకు, వారిలో ఆత్మస్థైర్యం పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహద పడుతాయని ప్రిన్సిపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో కేర్ మోడల్ హై స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్




ఎ.రామచందర్ రావు, ప్రిన్సిపాల్ ఆవుల పద్మ లతోపాటు టీచర్లు శిరీష, మాన్సి జైన్, నిర్మల, వెన్నెల, ప్రశాంతి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

## మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టడం గర్వకారణం

**– రజక యువసేన నాయకులు శ్రీరామ్**

చేవెళ్ల సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి):

హైదరాబాద్ లోని మహిళా యూనివర్సిటీకి తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీర వనిత చాకలి ఐలమ్మ పేరు పెట్టడం గర్వకారణమని రజక యువసేన నాయకులు శ్రీరామ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, నైజాం రజాకార్లకు ఎదురు నిలిచిన దీర వనిత చాకలి ఐలమ్మ అని ఆమె పేరును హైదరాబాద్ కోఠి మహిళ కళాశాలకు ఆమె పేరు పెట్టడం గర్వకారణమని చేవెళ్ల రజక సంఘం తరఫున ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలియజేశారు. నేటి తరం మహిళలు ఆమె పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు.కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందన్నారు.కాంగ్రెస్ పార్టీ బీసీలకు పెద్దపీట వేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జె కుమార్, శ్రీనివాస్, జంగయ్య, బాలకృష్ణ, కుమార్, మల్లేష్, ప్రశాంత్, కృష్ణ శేఖర్



తదితరులు పాల్గొన్నారు.

## పవనగిరి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం

అబ్దుల్లాపూర్ మెట్ సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)

పండుగలు ప్రజల మధ్య బంధాలను పెంచుతాయని ప్రతి పండుగ వెనుక ఒక ఆంతర్యం దాగి ఉంటుందని అందుకే ప్రతి పండుగను ప్రజలందరూ కలసి ఘనంగా జరుపుకోవాలని హయత్ నగర్ పవనగిరి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బి. సాయిలు అన్నారు. పవనగిరి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ మహాలక్ష్మి దేవి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని గణపయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పవనగిరి కాలనీ వాసులే కాకుండా సమీప కాలనీవాసుల చేత ఘనపయ్య నిత్యం విశేష పూజలు అందుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆదివారం పవనగిరి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గనపయ్యకు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించడం జరిగింది,మహిళలు భారీ సంఖ్యలో చేరుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక కుంకుమార్చన,పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం గణేష్ మండపానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించడంతోపాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో సామిడి శేఖర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ



విష్ణువర్ధన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బి రామ్ రెడ్డి, యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, జనార్ధన్, నరేష్, మధుసూదన్ రెడ్డి, వినయ్ కుమార్, రామకృష్ణ, శ్రవణ్ కుమార్, రామచంద్రం, రవీందర్ రెడ్డి, దశరథం,రఘు, కిషోర్ కుమార్, సామిడి వంశి వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన పిసిసిగా బాధ్యతలు స్వీకరించిన మహేష్ గౌడ్

**-అట్టహాసంగా పిసిసి బాధ్యతలు'**
**-'అందరివాడు మహేష్ గౌడ్ సీఎం రేవంత్ రెడ్డి**

హైదరాబాద్ ప్రజా జ్యోతి ప్రతినిధి

గాంధీభవన్ లో మహేష్ గౌడ్ తెలంగాణ పీసీసీ అధ్యక్షుడుగా పదవీబాధ్యతలు చేపట్టడం మనందరికీ ఆనందదాయకం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారుఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని సోనియమ్మ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసి మాట నిలబెట్టుకున్నారు.27 జూన్ 2021న నన్ను టీపీసీసీ అధ్యక్షుడుగా నియనించారు 7జూలై 2021న నేను బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాం అని ఈ సందర్భంగాఇంద్రవెల్లి నుంచి సమరశంఖం పూరించి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చాము అని అన్నారు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రూ.2లక్షల రైతు రుణమాఫీ చేసాం అని అన్నారు రూ.18వేల కోట్లు 23 లక్షల రైతుల ఖాతాల్లో వేసి.వ్యవసాయం పండగ అని నిరూపించాం అని ఈ సందర్భంగా గుర్తు చేశారుఇదీ కాంగ్రెస్ పార్టీ నిబద్ధత..సోనియమ్మ ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం అని అన్నారు మార్పు కావాలంటే కాంగ్రెస్ రావాలనే నినాదంతో ఒకవైపు నేను, మరో వైపు భట్టి విక్రమార్క పల్లె పల్లెనా పాదయాత్ర చేసాం అని గుర్తు చేశారుప్రజల ఆశీర్వాదంతో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మొదటి రెండు గ్యారెంటీలను అమలు చేసాం అని అన్నారు ఇప్పటి వరకు 85కోట్ల మంది ఆడబిడ్డలు ఆర్టీసీలో ఉచితంగా ప్రయాణం చేశారు అని తెలియజేశారురాజీవ్ ఆరోగ్యశ్రీని 10లక్షలకు పెంచి పేదలకు వైద్యం అందించేందుకు చర్యలు చేపట్టాం అని అన్నారు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తూ పేదల ఇండ్లల్లో వెలుగులు నింపుతున్నాం అని అన్నారు రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందించి ఆడబిడ్డలను ఆదుకుంటున్నాం అని గుర్తు చేశారుఇచ్చిన మాట ప్రకారం పంద్రాగస్టులోగా రూ.2లక్షల రుణమాఫీ చేసి రైతుల కళ్లలో ఆనందం చూశాం అని అన్నారుపంద్రాగస్టులోగా రూ.2లక్షల రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని హరీష్ రావు సవాల్ విసిరారు.రాజీనామా చేస్తానని చెప్పిన ఆ సన్నాసి ఇప్పుడు ఎక్కడ దాక్కున్నాడు అని ప్రశ్నించారు రాబోయే పంట నుంచి సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తాం అని అన్నారు కేసీఆర్, కేటీఆర్ ఉద్యోగాలు ఊడగొడితే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని పాదయాత్రలో చెప్పాం అని అన్నారు వాళ్ల ఉద్యోగాలు ఊడగొట్టిన మూడు నెలల్లోనే 30వేల ఉద్యోగాలు ఇచ్చాం అని అన్నారు మరిన్ని ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది.నిరుద్యోగులకు నైపుణ్యం అందించేందుకు యంగ్



ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిది.వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం దీక్ష పూనింది. త్వరలో తెలంగాణలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం..2028లో ఒలింపిక్స్ లో దేశం తరపున బంగారు పథకాలు సాధించే బాధ్యత తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటుంది.హైదరాబాద్ ను విశ్వనగరంగా మార్చే దిశగా ప్రయత్నం చేస్తున్నాం అని అన్నారు ముచ్చెర్లలో ఫోర్త్ సిటీ.. ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తా అని చెప్పారుప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలను జోడెద్దుల్లా ముందుకు తీసుకెళ్లాలి.ఆదర్శ రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలంటే పూర్తి సమయాన్ని కేటాయించే పార్టీ అధ్యక్షుడు ఉండాలని అధిష్టానాన్ని కోరాం అని చెప్పారు మొన్నటి ఎన్నికల్లో గెలుపు సెమీ ఫైనల్స్ మాత్రమే.2029లో ఫైనల్స్ ఉన్నాయని ఆయన అన్నారు ఢిల్లీలో ఎర్రకోటపై మువ్వన్నెల జెండా ఎగరేసి రాహుల్ ను ప్రధాని చేసినప్పుడే ఫైనల్స్ గెలిచినట్లు అని అన్నారు రాష్ట్రంలో పదేళ్లు కాంగ్రెస్ దే అధికారం. చేపట్టబోతుందని తెలిపారువచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో 15 పార్లమెంట్ స్థానాలు గెలిస్తేనే మనం ఫైనల్స్ గెలిచినట్టు అప్పటి వరకు ఎవరూ విశ్రమించొద్దు పోరాటం చేస్తూనే ఉండాలని అన్నారునిన్నమొన్న కార్యకర్తలపై దాడులు చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన అన్నారు మా కార్యకర్తలు ఎవరి జోలికి పోరు.. ఎవరైనా మా మంచి తనాన్ని చేతకానితనంగా తీసుకుంటే వీపు చింతపండే అయితదని అన్నారు మహేష్ గౌడ్ సౌమ్యుడు అనుకోవద్దు. నేను ఆయన వెనకాలే ఉన్నా..రాబోయే మూడు నాలుగు నెలల్లో బీసీ కులగణన చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తాం అని అన్నారు కార్యకర్తలను గెలిపించాల్సిన బాధ్యత మా నాయకులపై ఉందిమీ ఎన్నికలకు మా ఎన్నికల కంటే ఎక్కువ కష్టపడతాం అని ఈ సందర్భంగా అన్నారు

# ఘనంగా కుషాయిగూడ భజన మందిర్ వినాయక నిమజ్జనోత్సవం

**-రూ.1.5 లక్షలకు వేలంలో గణనాధుని లడ్డును దక్కించుకున్న పనగట్ల రామరాజు గౌడ్**
**-పాల్గొన్న ఉప్పల్ ఎం ఎల్ ఏ బండారి లక్ష్మారెడ్డి**

ఉప్పల్ 15 ( ప్రజాజ్యోతి ప్రతినిధి)

ఉప్పల్ నియోజకవర్గమ్ లొని కుషాయిగూడ భజన్ మందిర్ వినాయక నిమజ్జనోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఉప్పల్ ఎం ఎల్ ఏ బండారి లక్ష్మారెడ్డి గణపతికి పూజలు నిర్వహించారు కుషాయిగూడ భజన మందిర్ లో ఏర్పాటు చేసిన 78 వ సంవత్సర వినాయక చవితి ఉత్సవలలో భాగంగా కొలువైన గణనాథుడిని గ్రామస్తులు శనివారం నిమజ్జనానికి కాప్రా చెరువుకు తరలించారు. అఘోర వేషధారణలో కళాకారుల నృత్యాలు, పూణే బ్యాండ్ , భాజా భజంత్రీలు బ్యాండ్ మేళాలతో కుషాయిగూడ నుంచి ఈసీఐఎల్ మీదుగా కాపురా చెరువుకు గణనాధుని తరలించారు. అనంతరం చెరువులో సంప్రదాయపద్ధంగా గణనాథుని నిమజ్జనం చేసి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎం ఎల్ ఏ బండారి లక్ష్మారెడ్డి, వినాయక చవితి ఉత్సవ కమిటీ చైర్మన్ పాండాల శివకుమార్ గౌడ్ , కుషాయిగూడ గ్రామ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి చక్రపాణి గౌడ్ , కమిటీ సభ్యులు పంజాల బాబు, యాదయ్య, వాసు, కిషోర్ , నర్సింగ్ , జి కృష్ణ, గణేష్ , కుషాయిగూడ పద్మావతి వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ సంకూరి శ్రీనివాస్ గౌడ్ , పిట్టల రాజు ముదిరాజ్ , జనార్ధన్ , తదితరులు



పాల్గొన్నారు. వరుసగా మూడోసారి వేలం పాటలో రూ.1.50 లక్షలకు లడ్డును దక్కించుకున్న రామరాజు గౌడ్గత ఏడు రోజులుగా పూజలు అందుకున్న కుషాయిగూడ భజన మందిర్ గణనాధుని లడ్డును వేలం పాటలో కుషాయిగూడ గ్రామస్తుడు, కుషాయిగూడ కళ్ళు గీత పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు పనగట్ల రామరాజు గౌడ్ ఒక లక్ష యాభై వేల రూపాయలకు వరుసగా మూడోసారి దక్కించుకున్నాడు. కుషాయిగూడ భజన్ మందిర్ గణేష్ ఉత్సవ కమిటీ చైర్మన్ పండాల శివకుమార్ గౌడ్ వేలంలో లడ్డును దక్కించుకున్న పనగట్ల రామరాజు గౌడ్ కుటుంబ సభ్యులకు లడ్డును అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రామరాజు గౌడ్ మాట్లాడుతూ కుషాయిగూడ భజన మందిర్ వినాయకుడి లడ్డును బహిరంగ వేలంలో వరుసగా మూడోసారి తానే దక్కించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆ వినాయకుడి అనుగ్రహం తో గ్రామానికి, పరిసర కాలనీల ప్రజలకు అంత మంచి జరగాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

# ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కృషితో ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి బాటలు

**-ఎన్నో యేండ్ల నుండి రోడ్డు సరిగా లేక అవస్థలు పడుతున్న ప్రజలు**



ఉప్పల్ 15 ( ప్రజాజ్యోతి ప్రతినిధి)

ఎమ్మెల్యే ఆదేశాలతో రోడ్డు వేసిన అధికారులు ట్రాఫిక్ సిఐ కృషి ఫలించిందిఒక దశలో తన స్వంత నిధులతో కూడా రోడ్డు వేయించడానికి సిద్ధపడ్డ ఎమ్మెల్యేవెంటనే స్పందించిన అధికారులు రంగలోనికి దిగిన అధికారులు.ఎమ్మెల్యే ఆదేశాలతో ఉప్పల్ మెయిన్ రోడ్ గుంతలతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం లేకుండా ఉండాలని అధికారులు రోడ్డు బాగుచేయడం జరిగింది.అసెంబ్లీ సాక్షిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రోడ్డు బాగు చేయాలని కోరడం అనేక సార్లు రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు.అప్పటి నుండి పట్టుదలతో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అధికారులతో మాట్లాడి చివరకు రోడ్డు బాగు చేయడం జరిగింది.

# శ్రీరామ చంద్ర అభిషేకము కన్నుల పండుగగా నిర్వహణ



కల్హేర్ సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి

సంగారెడ్డి జిల్లాలోని కల్హేర్ మండల కేంద్రం శ్రీరామచంద్ర ఆలయంలో శ్రీరామచంద్ర అభిషేకం గణేష్ విఘ్నేశ్వర పూజ నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గ్రామానికి చెందిన భక్తులు మరియు మహంకాళి యువజన గణేష్ యువజన సంఘం భక్తతుకారం గణేష్ మండలి విఠోభాయి భజన మండలి ఆధ్వర్యంలో భక్తులను అలరించే భక్తి పాటలతో రామచంద్రుని గుడి ప్రాంగణం మొత్తం భక్తులు సమ్మోహనమై జై శ్రీరామ్ జై గణేష్ అనే నినాదాలతో మారబోగింది ఇట్టి కార్యక్రమంలో విశేష ఆదరణ పొందిన దుండిగళ్ల సరిత పాడిన భక్తి పాటలు అందరికీ ఆకట్టుకున్నాయి అన్నదానం హనుమాన్ మందిర్ వద్ద నిర్వహించడం జరిగింది భక్తులు అన్న ప్రసాదం ను స్వీకరించడం జరిగింది. స్థానిక పూజారి మహా శ్రీ పూజ్యులు హనుమంతు అందరు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు .

# బొజ్జ గణపయ్య లడ్డు కైవసం చేసుకున్న తలారి ప్రకాష్



చేవెళ్ల సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి):

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అంగడి బజార్ కాలనీలో కొలువుదీరిన బొజ్జ గణపయ్య చేతిలో నేడు పూజలు అందుకున్న దివ్య ప్రసాదం లడ్డు వేలం పాటలో భాగంగా తలారి ప్రకాష్ వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు (న్యాయవాది) లడ్డును వేలం పాటలో 7,101 రూపాయలకు కైవసం చేసుకున్నారు. కమిటీ సభ్యులు వారిని సన్మానించి లడ్డును అందజేశారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమంలో కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న శ్రీరాములు అందెల



హైదరాబాద్ ప్రజా జ్యోతి ప్రతినిధి

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ గుర్రంగూడా లోని 6 మరియు 7 డివిజన్ లలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు భాగంగా వివిధ గణేష్ మండపాలను సందర్శించారు రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ ఈ సందర్భంగా వారు మహా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి , స్థానిక కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి , డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దడిగ శంకర్ బిజెపి సీనియర్ నాయకులు జక్కిడి మధుసూదన్ రెడ్డి , సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, నగేష్, శ్రీహరి, బిజెపి, బిజెవైఎం నాయకులు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది






- యెన్కెపల్లి మహా గణపతి మండపం వద్ద అన్నదానం
-సందడిగా అన్నదాన కార్యక్రమాలు
-ముదిగొండ జంగయ్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం
- జీవన్ గూడ వినాయకుని దగ్గర అమ్డాపూర్ సునీల్ అన్నదాన కార్యక్రమం

మొయినాబాద్ సెప్టెంబర్ 15,(ప్రజాజ్యోతి)

అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది అని మాజీ వార్డు సభ్యుడు ముదిగొండ సురేష్ తెలిపారు. గణేష్ నవరాత్రుల ఉత్సవంలో భాగంగా ఆదివారం సాయంత్రం మొయినాబాద్ మండల పరిధిలోని యెన్కెపల్లి మహాగణపతి దగ్గర ముదిగొండ జంగయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేసిన దాతలు ముదిగొండ జంగయ్య మిల్క్ వ్యాపారి. మరియు వారు అన్నదాన వితరణ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానము గొప్పది అన్నారు. భారతీయ సంప్రదాయంలో అన్నదానానికి విశిష్టమైన స్థానం ఉన్నదని అన్నార్తులకు ఆహారాన్ని వడ్డించడం వారి ఆకలిని తీర్చడం విశిష్టమైన పని అని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా వినాయక విగ్రహాము నెలకొల్పి పూజలు చేయడం ఎంతో విశేషంగా ఉందని ముదిగొండ జంగయ్య తెలిపారు. అనుబంధ గ్రామం జీవన్ గూడ గ్రామ ప్రజలు మాజీ వార్డు సభ్యులు సునీల్ అన్నదాన కార్యక్రమం అనంతరం అన్నదానం ఏర్పాటు చేసిన వారికీ కృతజ్ఞతలు తెలిపి శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచులు. ఎంపిటిసిలు. వార్డు సభ్యులు. గ్రామ పెద్దలు.వివిధ ప్రాంతాల భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.

# చేవెళ్లలో వైభవంగా వినాయక నిమజ్జనం







చేవెళ్ల సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి):


వినాయక చవితి పండుగ సందర్భంగా చేవెళ్లలో న్యూ జర్నలిస్ట్ కాలనీ, సిపిఐ కాలనీ, వివిధ కాలనీలలో ముడిమ్యాల వివిధ గ్రామాలలో ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమలను 9 రోజుల ప్రత్యేక పూజల అనంతరం ఆదివారం నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ఆదివారం ప్రత్యేక పూజల నిర్వహించారు. మండపాల వద్ద భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు. వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. అనంతరం నిమజ్జనానికి తరలించారు. నిమజ్జన కార్యక్రమంతో ఏర్పాటు చేసిన సాంస్కృ తిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో పిల్లల డ్యాన్సుతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముడిమ్యాల గ్రామం లడ్డు 12.16 లక్షల రూపాయలకు హరికిషన్ రెడ్డి సొంతం చేసుకున్నారు.లడ్డూ వేలం పాటలో లడ్డు దక్కించుకున్న వారిని కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించి అభినందించారు.

# 60 బ్యాగుల రేషన్ బియ్యం పట్టివేత



ధారూర్ సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి)

వికారాబాద్ జిల్లా టాస్క్ ఫోర్స్ వారికి ధారూర్ మండలం మోమిన్ కలాన్ గ్రామం నందు పిడిఎస్ రైస్ ఉన్నదన్న సమాచారం మేరకు ధారూర్ పోలీస్ వారితో పాటు వెళ్లి అట్టి ప్రదేశంలో తనిఖీలు చేయగా మోమిన్ కలాన్ గ్రామానికి చెందినటు వంటి కట్ట మాణిక్య ప్రభు తండ్రి పెంటయ్య వయస్సు 49 సంవత్సరాలు, వృత్తి వ్యవసాయ0 ఇంటి నందు ఒక రూమ్ లో 50 కేజీల బ్యాగులు 60 ఉండగా వాటిని పరిశీలిస్తే అతని వద్ద ఒక మిషన్ నందు ధారూర్ నుండి వివిధ గ్రామాలలో పిడిఎస్ బియ్యాన్ని తీసుకువచ్చి,అట్టి మిషన్ నందు వేసి,అట్టి బియ్యాన్ని నూకలుగా మార్చి కోళ్ల ఫారాలకు దానాలుగా పంపిణీ చేస్తూ ప్రజల వద్ద తక్కువ ధరకు పిడిఎస్ బియ్యాన్ని తీసుకొని, నూకలుగా మార్చి ఎక్కువ ధరకు కోళ్ల ఫారాలకు అమ్ముతున్నాడని తెలిపాడు. అట్టి 27 1/2



కింటల్లా నూకలను మరియు 2 1/2 క్వింటాళ్ల పి డి ఎస్ బియ్యాన్ని మరియు అట్టి మిషన్ న సీజ్ చేసి వాటిపై మరియు అట్టి వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు.

# వినాయక నిమర్జనం కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి కోఆర్డినేటర్ వడ్ల నందు

మోమిన్ పెట్ సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి)



మోమిన్ పెట్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో వినాయక నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి కోఆర్డినేటర్ వడ్ల నందు పాల్గొన్నారు. మండల పరిధిలోని మేకవనం పల్లి బూరుగుపల్లి గ్రామాలలో వినాయక నిమర్జనం కోసం ఏర్పాటుచేసిన కార్యక్రమాలలో పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక నిమజ్జనను భక్తిశ్రద్ధలతో ఆచరించాలని తెలిపారు. ఈ సంవత్సరం అంతా ప్రజలందరూ రైతులంతా అన్ని రకాలుగా ఆశీర్వదించబడాలని దేవుని మనసారా ప్రార్థించాలని తెలిపారు. రైతుల పంటలు పశు వులను అన్ని విధాలుగా ఆ భగవంతుడు ఆశీర్వదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మా శారద హాస్పిటల్ డైరెక్టర్ కొప్పుల రాజశేఖర్, నియోజకవర్గ బిజెపి కోఆర్డినేటర్ వడ్ల నందు, వికారాబాద్ పట్టణ పార్టీ అధ్యక్షులు నరోత్తం రెడ్డి, మోమిన్ పేట్ మండల బీజేవైఎం అధ్యక్షులు ఆశిరెడ్డి, మర్పల్లి మండల పార్టీ అధ్యక్షులు రమేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచులు యాదవ రెడ్డి, యాదగిరి, శ్రీను, ఆనంద్, మర్పల్లి మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర లక్ష్మణ్, రామ్ మైపాల్ రెడ్డి, పాశం అంజన్న, యువనాయకులు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దినోత్సవం వేడుకలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

**– జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 15(ప్రజాజ్యోతి):

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. ఆదివారం సాయంత్రం టే లి కాన్ఫరెన్స్ ద్వారా అన్ని శాఖల అధికారులకు సూచించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 17న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం కలెక్టరేట్ ఆవరణలో ఘనంగా నిర్వహించేదుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆయా శాఖల వారీగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇండిపెండెన్స్ డే ఏర్పాట్లు ఎలా చేశామో అదే తరహా లో జిల్లాలో ప్రజా పాలన వేడుకలు నిర్వహనకు వేదిక, సిట్టింగ్ ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలని అన్నారు. ముఖ్య అతిధుల ఆగమనం, పోలీస్ గౌరవ వందనం స్వీకరించడం, తెలంగాణ జాతీయ సాంగ్ ప్లే చేయడం, జిల్లా అభివృద్ధి పై స్పీచ్ ఏర్పాటు, త్రాగునీటి ఏర్పాట్లు చేయాలన్నారు. మండల, గ్రామ పంచాయతీ పరిది లో ఉండే అధికారులు ప్రజా పాలన దినోత్సవం ఏర్పాట్లు చేయాలనీ, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ, వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే



సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ టే కాన్ఫరెన్స్ లో తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్,అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్ డి ఓ వాసు చంద్ర, మండల స్పెషల్ అధికారులు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రికార్డు ధర పలికిన వినాయకుడి లడ్డు



సంగారెడ్డి సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి)

మండల కేంద్రమైన రాయికోడ్ లోని ముదిరాజ్ సంఘం కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్టిస్తున్న వినాయకుని లడ్డు వేలంలో ఈసారి హోరాహోరీగా జరిగిన వేలం లో తీవ్రంగా పోటీ పడగా రాయికోడ్ గ్రామ చరిత్రలో అత్యధిక ధరకు మొదటి లడ్డును 1,00,000 రూపాయలతో యూసుఫ్ పూర్ యాదుల్ దక్కించుకున్నారు. రెండవ లడ్డును గువ్వ నాగేష్ 20 వేల రూపాయలకు దక్కించుకున్నారు.రాయికోడ్ లో వినాయకుడితో పాటు ఆయన చేతిలోనే లడ్డు కూడా ఫేమస్ అన్న విషయం తెలిసిందే. భక్తులు గణేష్ ని చేతిలో ఉండే లడ్డులను దక్కించుకున్నందుకు తీవ్రంగా పోటీ పడుతుంటారు.

# లహోటి వినాయకుని ప్రత్యేక పూజలో నాయకులు



కొడంగల్ సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి న్యూస్ :

కొడంగల్ మున్సిపల్ కేంద్రంలోని లహోటి కాలనీ వినాయకుని ప్రత్యేక పూజలు మాజీ ఎంపీపీ ముదప్ప దేశముఖ, పిఎసిఎస్ చైర్మన్ శివకుమార్ గుప్తా , కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా కొడంగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి తదితరులు ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం లహోటి వినాయక కమిటీ సభ్యుడు పూరి చంద్రశేఖర్ గుప్తా వారందరికీ పూలమాల శాలువాతో సత్కరించారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు .

## మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :



మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు 'ఈద్ మిలాద్ ఉన్ నబీ' శుభాకాంక్షలు తెలిపారు. ప్రవక్త జీవితం మానవాళికి ప్రేమ, సోదరభావం, ధర్మంపై స్ఫూర్తి కలిగిస్తోందన్నారు. తోటివారికి విశ్వాసం, నమ్మకం, సంరక్షణ, కరుణతో సేవ చేసినప్పుడే ప్రవక్త లక్ష్యం నెరవేరుతుందని పేర్కొన్నారు. ఈ పర్వదినం ప్రతి ఒక్కరిలో శాంతి, సౌహార్దాలను తీసుకురావాలని ఆకాంక్షించారు.మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని సన్మార్గంలో నడుస్తూ ఆయన బోధనలను సార్థకం చేయాలని సూచించారు.

## విశ్రాంత పోలీసు అధికారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా గురప్పగారి రాజులు

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :

విశ్రాంత పోలీసు అధికారులు సంక్షేమ సంఘం జిల్లా సిద్దిపేట పాలక మండలి కొత్తగా ఎన్నికైంది. సంఘం నూతన జిల్లా అధ్యక్షులుగా రిటైర్డ్ ఎస్ఐ గురప్పగారి రాజులు ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా రిటైర్డ్ డిఎస్పీ బైరి అంజయ్య, గౌరవ సలహాదారులుగా రిటైర్డ్ ఎస్ ఐ ఉప్పరి రత్నం, ఉపాధ్యక్షులుగా మహమ్మద్ నశీర్ అద్దీన్, శ్రీరామ్ ఆంజనేయులు, కార్యదర్శిగా పి వీరారెడ్డి, సహాయ కార్యదర్శిగా మహమ్మద్ గౌస్ పాషా, మల్లయ్య, రామారావు, కోశాధికారిగా కందుకూరి విశ్వనాథ, కార్యవర్గ సభ్యులుగా వెంకట్ రెడ్డి, ఏం చంద్రయ్య, పి మాధవరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, విశ్వనాథం లు ఎన్నికయ్యారు.

## గణనాధులను దర్శించుకున్న 26వ వార్డు కౌన్సిలర్ కెమ్మసారం ప్రవీణ్



సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :

సిద్దిపేట పట్టణంలోని గణేష్ నగర్, భారత్ నగర్ లో ఏర్పాటుచేసిన శ్రీ ఫ్రెండ్స్ యూత్ , శ్రీకృష్ణ ఫ్రెండ్స్ యూత్ హనుమాన్ యూత్ అసోసియేషన్ పలు వినాయక మండపాలను 26వ వార్డు కౌన్సిలర్ కెమ్మసారం ప్రవీణ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ కార్యం చేసిన ప్రథమ పూజ విగ్నేశ్వరున్ని పూజిస్తామని, అన్ని కార్యాలు నిర్విఘ్నంగా సాగాలని ప్రార్థిస్తామని చెప్పారు..ఆ విగ్నేశ్వరుని అనుగ్రహం తో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో దేవర మల్లారెడ్డి, చింతమడక హరికృష్ణ, సుతారి శ్రీకాంత్, సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక - విఘ్నానాయక విఘ్నములను తొలగించు స్వామి

-సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించిన నవీన ఆదర్శ ప్లే & హై స్కూల్

-పలు వినాయక మండపాల దగ్గర అన్న ప్రసాద వితరణ గావించిన మండపాల నిర్వాహకులు

కొడంగల్ సెప్టెంబర్ 15 ప్రజాజ్యోతి న్యూస్::



ఉమ్మడి కొడంగల్ నియోజకవర్గ వ్యాప్తంగా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్న క్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున వినాయక మండపాల దగ్గరికి తరలివచ్చి ప్రత్యేక పూజలలో పాల్గొని వినాయక ం విఘ్నానాయక విఘ్నములను తొలగించు వయ్యా స్వామి అని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి స్వామివారిని దర్శించుకుంటున్నారు. కొడంగల్ మున్సిపల్ కేంద్రంలోని సన్ సిటీ కాలనీ, లహోటి కాలనీ , అంబేద్కర్ చౌరస్తా, శాంతినగర్ కాలనీ , కార్గిల్ కాలనీ, పురాణా గడి నగరేశ్వర స్వామి దేవాలయం, తదితర వినాయక మండపాల దగ్గర ఆదివారం అన్నప్రసాద వితరణ గావించారు అన్న ప్రసాద వితరణలో ప్రజలు, భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి వినాయక స్వామి వారి కృపకు పాత్రులై తరించారు . మున్సిపల్ కేంద్రంలోని లహోటి కాలనీలోని వినాయక మండపం దగ్గర కొడంగల్ మున్సిపల్ కేంద్రంలోని నవీన ఆదర్శ ప్లే అండ్ హై స్కూల్ వారు సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు. సంస్కృతిక కార్యక్రమం తిలకించడానికి లహోటి కాలనీ ప్రజలు, పుర ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున తరలివచ్చి సంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్నారు . కొడంగల్ మున్సిపల్ కేంద్రంలోని సన్ సిటీ కాలనీ , లహోటి కాలనీలలో ప్రతిరోజు నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తుండడం విశేషం .



# భక్తిశ్రద్ధలతో హనుమాన్ మందిర్ గణేష్ నిమర్జనం







మోమిన్పేట్ సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)

మోమిన్ పేట్ గ్రామ హనుమాన్ మందిర్ నిమర్జనం తొమ్మిది రోజులు పూజలు అందుకుని విగ్నేశ్వరుని గంగాదేవి దగ్గరకు చేర్చడానికి భక్తి శ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించారు ఆదివారం మోమిన్పేట్ మండల్ హనుమాన్ మందిర్ దేవాలయంలో ఏర్పాటు చేసిన వినాయకుని తో పాటు పలు వినాయకులను ఊరేగింపు నిర్వహించారు ఈ సందర్భంగా గణనాథులను తొమ్మిది రోజులు పూజలు అందుకుని గంగాదేవి ఒడికి చేర్చి భాజా భజేంద్రులతో భజనలతో చెక్కభజన కోలాటం చేసుకుంటూ ఘనంగా అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు నాయకులు అందరూ ఒకే ఐక్యతతో కలిసి పెద్దలు చిన్నలు ఎంతో సంతోషంగా నిమర్జనం జరిపారు పోలీస్ ఇబ్బందులు వినాయక నిమర్జనికి సిఐ పోలీసులు బందోబస్తు నిర్వహించారు తాసిల్దార్ మనోహర్ చక్రవర్తి. ఆర్ ఐ కార్యక్రమంలో పాల్గొన్నారు

# తిగుల్ లో కుంకుమార్చన

జగదేవపూర్, సెప్టెంబర్15(ప్రజాజ్యోతి)



జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో హనుమాన్ దేవాలయంలో ప్రతిష్ఠించిన గణనాధుడు వద్ద మహిళలు ఆదివారం రాత్రి కుంకుమార్చన చేశారు. గణనాధుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాదాన్ని భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు మహేష్, రాజేష్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన కార్యక్రమానికి పటిష్ట బందోబస్తు

**-గణేష్ శోభాయాత్ర లో డీజేల వినియోగంపై మరియు బాణాసంచా వాడకం పై నిషేధం**

**-పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ**



సిద్దిపేట ప్రతినిధి ప్రతినిధి:

జిల్లాలో నేడు, రేపు జరగనున్న గణేష్ నిమజ్జన కార్యక్రమం సందర్భంగా జరిగే శోభయాత్ర రూట్ లు, నిమజ్జన ప్రదేశాలైన సిద్దిపేట పట్టణం కోమటి చెరువు, ఎర్ర చెరువు, గజ్వేల్ పట్టణం పాండవుల చెరువు, ప్రజ్ఞాపూర్ ఊర చెరువు, దుబ్బాక రామసముద్రం చెరువు, హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు, చేర్యాల కుడి చెరువుల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తుతోపాటు, పోలీసుపరంగా అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని జరిగిందని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ పేర్కొన్నారు. వినాయక శోభయాత్రలో డీజేల వినియోగంతోపాటు బాణాసంచా కాల్చడంపై నిషేధం విధించామన్నారు. అదేవిధంగా నిమజ్జనం కొరకు నిర్వహించే శోభాయాత్రలో పాల్గొనే భక్తులు దేవునిపై భక్తి శ్రద్దలు భజన కార్యక్రమాలు నిర్వహించుకుంటూ కార్యక్రమాలు నిర్వహించుకోవాలని సూచించారు శోభయాత్ర జరుగు ప్రదేశాలలో సీసీ కెమెరాల పరివేక్షణలో మరియు నిమజ్జనం ప్రదేశంలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వినాయక మండపాల అన్నిటికీ జియో ట్యాగింగ్ చేయడం జరిగిందన్నారు. జిపిఎస్ సిస్టం ద్వారా కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ప్రజలు ప్రజాప్రతినిధులు యువకులు వినాయక శోభాయాత్రను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. చెరువులు కుంటలు పొంగిపొర్లుతున్నందున చిన్నపిల్లలతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. విద్వేషపూరిత నినాదాలు, ప్రసంగాలు చేయడం లేదా పాటల వినియోగం వంటి చర్యలకు పాల్పడరాదని తెలిపారు. నియమాలు ఉల్లంఘించిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలంతా భక్తి శ్రద్దలతో, మతసామరస్యాన్ని కాపాడుతూ ప్రశాంత వాతావరణంలో నిమ్మజ్జన కార్యక్రమం నిర్వహించుకోవాలని సూచించారు.

# మహేష్ కుమార్ గౌడ్ ప్రమాణ స్వీకారానికి బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు





సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి:

టిపిసిసి అధ్యక్షులుగా ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రం నుండి సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పూజల హరికృష్ణ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యర్థి టీపీసీసీ అధ్యక్షులు కావడం సంతోషకరమని అన్నారు . ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్. సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాలీముద్దీన్. బొమ్మల యాదగిరి పూజల గోపి కృష్ణ.మంద పాండు కొంగ సాంబమూర్తి అలకుంట మహేందర్ కొత్త మహిపాల్ రెడ్డి గియాసుద్దీన్ ఎర్ర మహేందర్ గుర్రం అంజి రెడ్డి వాహబ్ అజమాత్ చంది అంజిరెడ్డి మెరుగు రాజు రాజేష్ కరుణాకర్ రెడ్డి ఎర్ర బోలు రాజి రెడ్డి కరుణాకర్ అశోక్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# బేగంపేట గ్రామంలో పెద్ద చెరువు కట్టపై విద్యుత్ దీపాలు వేయించిన

**-మెదక్ పార్లమెంటు ఎస్సీ మోర్చా ఇన్చార్జ్ మంకిడి స్వామి**

రాయపోల్ సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి

గణేష్ నవరాత్రులు సందర్భంగా గ్రామాలలో నిమజ్జనానికి చెరువుల వద్ద ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. దానిలో భాగంగానే బేగంపేట గ్రామంలో పెద్ద చెరువు కట్టపై విద్యుత్ దీపాలు సొంత నిధులతో ఏర్పాటు చేయడం జరుగుతుందని బిజెపి ఎస్సీ మోర్చ మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ మంకిడి స్వామి తెలిపారు. ఆదివారం రాయపోల్ మండలం బేగంపేట గ్రామంలో పెద్ద చెరువు కట్టపై మంకిడి స్వామి విద్యుత్ దీపాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను గణేష్ మండపాల నిర్వాహకులు, భక్తులు శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు శోభాయాత్ర నిర్వహించుకోవాలన్నారు. గణేష్ మండపాల నుంచి నిమజ్జనం చేసే చెరువు వరకు శోభాయాత్ర కొనసాగడానికి అవసరమైన ఏర్పాట్లను సరిచూసుకోవాలని విద్యుత్ తీగలు, చెట్లు లాంటివి రోడ్డుకి అడ్డంగా అన్న ప్రాంతాలలో జాగ్రత్తగా వెళ్లాలని తెలిపారు. సాయంత్రం వేళలో శోభయాత్ర తొందరగా ప్రారంభించి నిమజ్జనం త్వరగా పూర్తి అయ్యేటట్లు చూసుకోవాలన్నారు. గ్రామంలో గణేష్ నిమజ్జనానికి చెరువుల వద్ద అధికారులు బారికెట్లు, విద్యుత్ దీపాలను ఏర్పాటు చేస్తున్నారని బేగంపేట గ్రామంలో తమ సొంత నిధులతో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.



# రెహమత్ కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందజేసిసన్మానించిన

**-మాజీమంత్రి హరీష్ రావు**

రాయపోల్ సెప్టెంబర్ 15 ప్రజాజ్యోతి



గురు పూజత్సవం సందర్భంగా సిద్దిపేటలో ట్రస్మా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ఇవ్వడం జరిగింది. ఇందులో సిద్దిపేట జిల్లా గజ్వేల్ కు చెందిన ప్రగతి స్కూల్ ప్రిన్సిపాల్ రెహమత్ కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉత్తమ సేవలు అందించి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న వారికీ అభినందనలు తెలిపారు. పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు అందించే బాధ్యత ప్రతి ఉపాధ్యాయుని మీద ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి స్కూల్ విద్యాసంస్థల చైర్మన్ అంబదాస్ పాల్గొన్నారు.

# పెద్ద శంకరంపేట్ పూసల గల్లీలో గణనాధునికి ప్రత్యేకమైన పూజలు

**-మహా అన్నదాన కార్యక్రమం...**



పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి:

పెద్ద శంకరంపేట్ మండల కేంద్రంలోని పూసల గల్లి లో శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల లో భాగంగా ఘనంగా విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండి భక్తులు భజనలు కుంకుమార్చన బ్రాహ్మణుల మంత్రోత్సవాలతో గణనాధునికి పూజించారు. విగ్రం రాజన్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినాయక చవితి భారతీయులకు అతి ముఖ్యమైన పండుగలలో అతి పెద్ద పండగ అని అన్నారు. పార్వతి పరమేశ్వరుల పుత్రుడు వినాయకుడు పుట్టినరోజు సందర్భంగా వినాయక చవితిని జరుపుకుంటామన్నారు. భక్తిశ్రద్దలతో పూజిస్తే సకల సంపదలు ఆయురారోగ్యాలు అందించే దేవుడు గణపతి అని గణపతి ఉత్సవాలలో భాగంగా అన్నదాన కకార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం నా అదృష్టంగా భావిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విగ్ర%శీ% వేణుగోపాల్ గౌడ్, మాజీ ఎంపీటీసీ దత్తు, లక్ష్మణ్ రవి గౌడ్. రవీందర్. మైసయ్య. గణేష్ మండప సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

# గణపయ్య..నమోస్తుతే



పాపన్నపేట,సెప్టెంబర్ 15(ప్రజాజ్యోతి):
పాపన్నపేట ఆరవ వార్డు బురుజు దగ్గర మిత్ర గణేష్ మండలి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అన్న ప్రసాద దాతగా శ్రీకాంత్ సహకారం అందించారు.గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు.ఆదిదేవుడు విఘ్నేశ్వరుడుని దర్శించుకుని అన్నప్రసాదం స్వీకరించారు.ఇందులో భాగంగా యూత్ సభ్యులుగంగధర్,సాయికిరణ్,సుదర్శన్,సాయిబాబా,సతీష్,దత్తు, భాస్కర్ తదితరులు ఉన్నారు.

## గుస్సాడీ భళా..ఘనంగా నిమజ్జనం



పాపన్నపేట,సెప్టెంబర్ 15,(ప్రజాజ్యోతి):
సంస్థాన్ పాపన్నపేటలో గుస్సాడీ నృత్యంతో సందడి చేశారు.పాపన్నపేట నవయువ సేవా సంఘం ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జన సంబరాలు ఆదివారం అట్టహసంగా జరిగాయి.ఈసందర్భంగా ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం నుండి ఆదివాసీలు పాపన్నపేటకు తరలివచ్చారు.ఆదివాసీల సాంప్రదాయ గుస్సాడీ నృత్యం వారు ప్రదర్శించారు.తలపై నెమలి ఈకలు,ఎడమ చేతికి మేక చర్మం,కుడి చేతిలో చిన్న కర్ర,ఒంటికి తెల్లని మట్టి పెట్టుకొని,కాళ్ళకి గజ్జెలతో సమూహంగా నృత్యాలతో సందడి చేస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఆదివాసీలు దేవరావు,తుకారాం,రామారావు,రాజు,బొజ్జు,కన్ని రామ్,భీమ్ రావు,జ్యోతి రామ్,సురేష్,భగవాన్ దాస్,గణేష్,కొచ్చాడ మహధు గుస్సాడీ డప్పు నృత్యాలతో సందడి చేశారు.వివిధ గ్రామాల ప్రజలు తరలి వచ్చి ఈనృత్యాన్ని ఆసక్తిగా తిలకించారు.మండల కేంద్రం పాపన్నపేటలో సందడి నెలకొంది.

# మూడు రోజుల క్రితం బస్సు కోసం విద్యార్థులు చేసిన ధర్నా కు స్పందన

-నిర్మాణంలో ఉన్న రోడ్డును పరిశీలించిన తొగుట సీఐ లతీఫ్
-గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో మేనేజర్ పవన్ శర్మ



రాయపోల్ సెప్టెంబర్ 15 ప్రజాజ్యోతి
గజ్వేల్ నుంచి సయ్యద్ నగర్, రామారం, గొల్లపల్లి, ఇందుప్రియాల్ గ్రామాల మీదుగా చేగుంట వరకు నడుపబడే బస్సును త్వరలోనే పునరుద్ధరించడానికి చర్యలు తీసుకుంటామని తొగుట సీఐ షేక్ లతీఫ్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో మేనేజర్ పవన్ శర్మ అన్నారు. ఆదివారం రాయపోల్ మండలం సయ్యద్ నగర్, రామారం గ్రామాల నుంచి నిర్మాణంలో ఉన్న రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ నుంచి సయ్యద్ నగర్, రామారం, గొల్లపల్లి, ఇందుప్రియాల్ గ్రామాల చేగుంట వరకు నడపబడే బస్సు గత కొన్ని నెలలుగా రాకపోకలు నిలిచిపోయిన కారణంగా కాలేజీకి వెళ్లడానికి బస్సు సౌకర్యం లేక విద్యార్థులు నానాఅవస్థలు పడుతున్నారని ఆవేదనతో రెండు రోజుల క్రిందట ఆయా గ్రామాల విద్యార్థులు, గ్రామస్తులు కాలేజీకి వెళ్లడానికి వడ్డేపల్లి గుర్రాలసోప వద్ద ధర్నా చేశారు. విషయం తెలుసుకున్న రాయపోల్ ఎస్సై రఘుపతి ధర్నా విరమింపజేసి, బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. దానిలో భాగంగానే తొగుట సిఐ లతీఫ్ ఆధ్వర్యంలో రాయపోల్ ఎస్సై, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బస్సు డిపో మేనేజర్ లతో కలిసి ఆయా గ్రామాలను సందర్శించి, జరుగుతున్న రోడ్డు పనులను పరిశీలించారు. వర్షాలు, రోడ్డు మరమ్మత్తుల కారణంగా నిలిచిపోయిన బస్సు రాకపోకలను రోడ్డు విస్తరణ పనులు జరుగుతూ, కంకర రెండు వరుసలలో వేసి ఉండడంతో తిరిగి పునరుద్ధరించాలని డిపో మేనేజర్ కి సూచించారు. అదే క్రమంలో రోడ్డు కాంట్రాక్టర్ తో మాట్లాడి, గుంతలు, మూల మలుపులు ఉన్నచోట రెండు రోజులలోగా కంకర వేసి, బస్సు ప్రయాణానికి అనుకూలంగా రోడ్డు తయారు చేయాలని కాంట్రాక్టర్ కి సూచించారు. సిఐ సూచనలకు అనుగుణంగా డిపో మేనేజర్ స్పందిస్తూ వచ్చే 3 రోజులలోగా ఆయా గ్రామాల మీదుగా బస్సు రాకపోకలను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా రామారం, గొల్లపల్లి, ఇందుప్రియాల్ గ్రామాల మధ్యలో రోడ్డుకు ఇరువైపులా గల చెట్ల కొమ్మలను ఆయా గ్రామాల పెద్దమనుషులు, గ్రామస్థుల సహకారంతో తొలగించారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ ఎస్సై రఘుపతి, ఏడిఎం బాబు నాయక్, రోడ్డు కాంట్రాక్టర్ రమేష్ రావు, పోలీస్, ఆర్టీసీ సిబ్బంది ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయుడు నరేందర్ గారికి రాష్ట్ర స్థాయి అవార్డ్



జగదేవపూర్ సెప్టెంబర్ 15(ప్రజాజ్యోతి)
జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆదివారం నాడు హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో కాచం ఫౌండేషన్ వారి అధ్వర్యంలో జరిగిన సమావేశంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గురువులను ఘనంగా సన్మానించారు.. సిద్దిపేట జిల్లా నుండి
దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న టి జి టి తెలుగు ఉపాధ్యాయులు వి.నరేందర్ గారిని ఎంపిక చేసి తెలంగాణా ఉద్యమ నేత వీరమళ్ళ ప్రకాష్ గారు,కాచం సత్యనారాయణ గుప్త గార్లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తెలంగాణా ఉద్యమ నేత వీరమళ్ళ ప్రకాష్ గారు , కాచం ఫౌండేషన్ ఛైర్మెన్ డాక్టర్ కాచం సత్యనారాయణ గుప్త గారు మాట్లాడుతూ సమాజంలో ఉన్నత స్థానం గురువులదే అనీ, నవసమాజ నిర్మాతలు గురువులే అనీ అన్నారు. నరేందర్ గారు కరోనా సమయంలో తమ పూర్వపు జగదేవ్ పూర్ ఆదర్శ పాఠశాలలో..విద్యార్థుల ఆన్లైన్ చదువుల కోసం ప్రత్యేకమైన కృషి చేశారని, యూట్యూబ్ ఛానల్ ద్వారా కొన్ని పాఠాలను వీడియోల రూపంలో అందించారని, సెల్ ఫోన్స్ లేని పేద పిల్లలకు స్వహస్తాలతో రాసిన వర్క్ షీట్ లను విద్యార్థుల ఇండ్లలోకి వెళ్లి ఇచ్చారని ఎంతో కొనియాడారు..ఇంకా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తన వంతు సాయం కూడా చేస్తున్నారని, ఇటీవల తెలంగాణ తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల యొక్క భాషా నైపుణ్యాలను, ప్రతిభా పాటవాలను వెలికి తీయడానికి..పద్య పఠనం, ఉపన్యాసం, వ్యాసరచన పోటీలు నిర్వహించి, తమ సొంత ఖర్చులతో మేమొంటోలు , షీల్డ్ లు, మరియు కన్సొలేషన్ బహుమతులును, ఇంకా సుమారు 150 విద్యార్థులకు పెన్నులు అందజేశారు. ఇలాంటి ఉపాధ్యాయులను గౌరవించడం మాకెంతో సంతోషమని కొనియాడారు.. ఇంకా ఈ కార్యక్రమంలో విశ్వంభర పత్రిక ఎడిటర్ రావికంటి శ్రీనివాస్ గారు, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ సెక్రెటరీ కోదుమూరి దయాకర్ రావు గారు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు..

# రాజకీయపరంగా ప్రతి ఒక్క కులానికి న్యాయమైన స్థానం కల్పించాలి

-రాష్ట్ర కుమ్మరి సంఘం ప్రధాన నాయకులు దరిపల్లి చంద్రం




సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుల వృత్తులను ప్రోత్సహిస్తేనే వారికి మనుగడ ఉంటుందని సమాజంలో ఆర్థిక ఉద్యోగ రాజకీయపరంగా కుల సంఘాలు ఎదిగితేనే రాజకీయల్లో ప్రయోజనం ఉంటుందని రాష్ట్ర కుమ్మరి సంఘం ప్రధాన నాయకులు ధరిపల్లి చంద్రం అన్నారు.సిద్దిపేట పట్టణ కేంద్రంలో శనివారం ఏర్పాటుచేసిన శాలివాహన కుమ్మర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరు మన కులానికి కృషి చేసే విధంగా పని చేయాలని కులవృత్తులను చిన్న చూపు చూడకూడదని సమాజంలో కులవృత్తులకు విలువలతో కూడిన మంచి భవిష్యత్తు ఉన్నదని దరిపల్లి చంద్రం పేర్కొన్నారు.. రాజకీయపరంగా ఎదగాలంటే ముందుగా కుల సంఘాలు విద్యార్థులతో సాధ్యమని చంద్రం అన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల నాయకులు వేలాద్రి, లక్ష్మి, రాములు, సంతోష్, జిల్లా నాయకులు నాగరాజు, తరిగొప్పుల రామ చంద్రం, దరి పల్లి బిక్షపతి, సత్యం, నగేష్, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేషన్ ఫస్ట్.. పార్టీ నెక్స్ట్.. సెల్ఫ్ లాస్ట్..





## -జోగిపేట బిజెపి సభ్యత్వ నమోదులో మాజీ ఎంపి బి.బి పాటిల్

**అందోలు, సెప్టెంబరు15 (ప్రజాజ్యోతి):**
జోగిపేటలో నిర్వహించిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న జహీరాబాద్ మాజీ ఎంపి బిబిపాటిల్ బిజెపి ఐడియాలజీ నేషన్ ఫస్ట్.. పార్టీ నెక్స్ట్.. సెల్ఫ్ లాస్ట్.. అని అన్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై సభ్యత్వ నమోదును ప్రారంభించి, కార్యకర్తలకు సభ్యత్వాలను అందజేసారు. ఈ సందర్భంగా పాటిల్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీని నియోజకవర్గంలో మరింత పటిష్టం చేయడానికి పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. గ్రామ గ్రామాన ప్రతి ఇంటికి వెళ్లి బీజేపీ సభ్యత్వాన్ని నమోదు చేయాలని కోరారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయడం కోసం మనమందరం గట్టిగా కష్టపడి పని చేస్తే వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో రాష్ట్రంలో బీజేపీ పార్టీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది అని ధీమా వ్యక్తం చేశారు. గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేస్తున్నటువంటి అభివృద్ధిని, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. నరేంద్ర మోడీకి నాయకత్వానికి సంపూర్ణ మద్దతు తెలుపుతూ దేశ సంరక్షణకై ప్రతి ఒక్కరు భాగం అయ్యేలా పాటు పడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పట్టణ కౌన్సిలర్లు, వివిధ మండలాల బీజేపీ అద్యక్షులు అనుభంద సంఘాల అద్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న చేగుంట మాజీ ఎంపీపీ






**చేగుంట, ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 15**
మెదక్ జిల్లా, చేగుంట మండల పట్టణ కేంద్రంలో వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ సీతా రామ కాలనీలో గణేశుని దర్శించుకున్న చేగుంట మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్, అలాగే మల్లికార్జున ఫ్రెండ్స్ యూత్ గణేశుని మండపం ను సందర్శించి గణేశుని కృపకు పాత్రులైనారు. వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలను స్వీకరించినారు. మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ ని ఆయా మండపాల యూత్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించినారు. వినాయక మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్న దాన ప్రసాదము వడ్డించి దేవుని కృపకు పాత్రులు అయినారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ మాట్లాడుతూ చేగుంట మండల ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని,రైతులకు అధికంగా పంటలు సమృద్ధిగా పండాలని రైతులు సంతోషంగా ఉండాలని అధికంగా పంటలు పండాలని వారు దేవుడిని కోరుకున్నారు.

# రాయికోడ్ నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన నారాయణ

**రాయికోడ్ సెప్టెంబర్ 15(ప్రజాజ్యోతి):**
సంగారెడ్డి జిల్లా రాయికోడ్ నూతనంగా వచ్చిన ఎస్సై నారాయణ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్సై కృష్ణయ్య సంగారెడ్డి డీసీఆర్బీకి బదిలీపై వెళ్లడంతో సంగారెడ్డి డీసీఆర్బీలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న నారాయణను రాయికోడ్ కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై నారాయణ మాట్లాడుతూ.. మండలంలో ప్రతిఒక్కరూ శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరారు. ప్రజల సమస్యలను నేరుగా పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేసుకోవాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే ఎంతటి వరైనా సరే కఠిన చర్యలు తప్పవని హెచ్చ రించారు. గణేశ్ నిమజ్జనాలను శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్సై నారాయణ




అన్నారు.

# మెరిట్ విద్యార్థినికి ప్రోత్సాహకం అందజేసిన

## -రాష్ట్ర వంజరి సంఘం జిల్లా నాయకులు గౌరీ శంకర్



**శివ్వంపేట ప్రజాజ్యోతి సెప్టెంబర్15:**
తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం ప్రతి సంవత్సరం పదవ తరగతిలో మెరిట్ సాధించిన పేద విద్యార్థినిలకు అందిస్తున్న 10000 రూపాయల చెక్కును శివంపేటకు చెందిన వంజరి మేఘనకు ఆదివారం వంజరి జిల్లా నాయకులు గౌరీశంకర్ అందజేశారు,మంజూరు కి కృషి చేసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎద్దుగని వెంకటేశం,జిల్లా అధ్యక్షులు బోడికే పోచయ్య,నాగరాజు,కు విద్యార్థిని తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు,

# బొజ్జ గణపయ్య చల్లంగా చూడయ్య

## -లంభోదరునికి ప్రత్యేక పూజలు



**కొల్చారం (ప్రజాజ్యోతి)**
దేవతలకు అధిపతి గణపతి దేవా మమ్మల్ని చల్లంగా చూడు అంటూ పాలట క్రాంతి కిరణ్ గౌడ్ ప్రత్యేక పూజలు చేశారు.అంగరంగ వైభవంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు వాడ వాడాలా నిర్వహిస్తూ గణనాథునికి పూజలు నిర్వహిస్తూ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండి పాడి పంటలు సమృద్ధిగా పండాలని భగవంతుని కోరుకుంటూ పూజలు నిర్వహిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చివరి రోజైన ఆదివారం మండల కేంద్రమైన కొల్చారం లో చత్రపతి యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద పాలాట క్రాంతి కిరణ్ గౌడ్ గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ పురోహితులు కోలాచాల హర్షవర్ధన్ శర్మ మంత్రోత్సవాలతో పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు జశ్వంత్, దీక్షిత్ గౌడ్ ,సాకేత్, విక్కీ, సాయి రెడ్డి, శ్రీధర్, సాయికుమార్, సంజయ్ గౌడ్, పెట్టరి సాయికుమార్, ప్రేమ్ కుమార్, ప్రసాద్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# అదృశ్యమైన వ్యక్తి.. ఉరేసుకొని శవమయ్యాడు



సిర్గాపూర్ సెప్టెంబర్ 15(ప్రజాజ్యోతి):

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలం పరిధిలోని చిన్నాముబారక్ పూర్ లో విషాదం నెలకొంది. పోలీసుల వివరాల ప్రకారం చిన్నముబారక్ పూర్ గ్రామానికి చెందిన ఎర్రోళ్ల రాజు ఈనెల 9వ తారీఖు అర్ధరాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు 10వ తారీఖు సిర్గాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా బొక్కస్గాం శివారులో ఓ వ్యక్తి చింత చెట్టుకు ఉరి వేసుకొని కనిపించడంతో రైతులు చూసి తప్పిపోయిన రాజుగా గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. మృత దేహాన్ని పోస్టుమస్టం నిమిత్తం ఖేడ్ ఆసుపత్రికి తరలించి మృతదేహాన్ని కుటుంబీకులను అప్పగించిన్నట్లు ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు.

## అప్పుల బాధతో మహిళ ఆత్మహత్య

శివ్వంపేట ప్రజాజ్యోతి సెప్టెంబర్15:



అప్పుల బాధతో మహిళా ఆత్మహత్య చేసుకున్న సంఘటన శివ్వంపేట మండలంలో చోటుచేసుకుంది,శివ్వంపేట మండలం కొంతనపల్లి గ్రామానికి చెందిన బుడిగే జయమ్మ(50) భర్త నర్సింలు,ఆమె కొడుకు శ్రీకాంత్ (20)ఆరోగ్యం బాగలేనందున హాస్పిటల్ లో చికిత్స చేయించడం కోసం అప్పులు అప్పులు చేయడం జరిగింది,ఆ అప్పులు తీర్చడం కోసం మళ్లీ అప్పులు చేసింది. అప్పు తీర్చలేక జీవితం పై విరక్తి చెంది శనివారం నాడు ఉదయం 9:00 గంటలకు ఇంటి నుంచి బయటకి వెళ్లి ఆమె పొల్లంలో కానుగ చెట్టుకి చీరతో ఉరి వేసుకొని చనిపోయిందని,ఆమె కొడుకు శ్రీకాంత్ దరఖాస్తు ఇవ్వగ శివంపేట ఎస్సై మహిపాల్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు, బుడిగే జయమ్మ ఆర్థిక ఇబ్బందుల వల్ల నిన్న ఉరి వేసుకొని మరణించిన విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి నగదు 5000 రూపాలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ సాయిరాం,కాలకంటి వెంకటేష్,బుడిగే కుమార్,కాలకంటి నాగరాజ్,కాలకంటి బిక్షపతి,సత్తయ్య,బ్యాగరీ నవీన్,గ్రామ ప్రజలు తదితరులు అన్నారు,

# అన్న ప్రసాద వితరణ ఎంతో భాగ్యం

**-53 ఏళ్లుగా విఘ్నేశ్వరుని సేవలో వినాయక ఉత్సవ కమిటీ**

కొల్చారం (ప్రజాజ్యోతి )

మండల కేంద్రమైన కొల్చారం శివాలయ ప్రాంగణంలో వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చివరి రోజైన ఆదివారం నాడు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో మొట్టమొదటి గణనాథుడు సుమారు 53 సంవత్సరాలుగా ఇక్కడ వినాయక ఉత్సవాలు నిర్వహిస్తున్నారని వెల్లడించారు. శివాలయ ప్రాంగణంలో ప్రతి సంవత్సరం వినాయక నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు ప్రతిరోజు గణనాథునికి పూజలు నిర్వహించి సామూహిక కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తిశ్రద్ధలతో భజనలు చేస్తూ ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణనాథుని



ప్రసాదాన్ని స్వీకరించారు ఈ కార్యక్రమంలో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు వడ్ల ప్రభాకర్ ,జూలకంటి నాగేందర్, జూలకంటి సంగమేశ్వర్ (కండక్టర్), గంగసాని రాజిరెడ్డి,తిమ్మన్న గారి ఆంజనేయులు,అశోక్ గౌడ్, నింగొల్ల చెన్నయ్య, చింతల బాలరాజ్, ఆకుల సిద్ధిరాములు, ముత్యం రఘు, తమ్మలి సంతోష్ కుమార్, రాజేందర్ గౌడ్, సిహెచ్ భాస్కర్, తమ్మలి నవీన్, దొంకెన మల్లేశం, కుమ్మరి నాగరాజ్, పాంద్ర వెంకటేశం, శ్రీనివాస్, సార సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# కాడెద్దుల బండిపై నిమజ్జనానికి తరలిన గణనాథుడు

**-హిందూ సాంప్రదాయాన్ని గుర్తు చేసే విధంగా ఎద్దుల బండి పై గణేశుడు ఊరేగింపు**

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి):

నారాయణపేట జిల్లా మఖ్తల్ మండల కేంద్రంలోని శ్రీ అఖండ లింగేశ్వర దేవాలయంలో అఖండ లింగేశ్వర గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుడికి తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో నియమనిష్ఠలతో ప్రత్యేక పూజలు నిర్వహించి తొమ్మిదవ రోజు ఆదివారం రాత్రి గణనాథుడిని నిమజ్జనానికి తరలించారు. కనుమరుగైపోతున్న హిందూ సాంప్రదాయాన్ని గుర్తు చేసే విధంగా కాడెద్దుల బండిపై భజన కీర్తనలతో అడుగుల భజన వేస్తూ పట్టణ పురవీధుల గుండా పెద్ద చెరువు వరకు కన్నులపండుగగా ఊరేగింపు నిర్వహించారు. చెరువులో ప్రత్యేక పూజలు నిర్వహించి గణనాథుడిని నిమజ్జనం చేశారు. కాడెద్దుల బండి పై నిమజ్జనానికి తరలుతున్న గణనాథుని చూసేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి గణనాథుని



ఊరేగింపును తిలకించారు. గత 3 సంవత్సరం నుండి వినాయకుడిని కాడెద్దుల బండిపై నిమజ్జనానికి తరలిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతి సంవత్సరం తాడేద్దుల బండిపై నిమర్జనానికి వినాయకుని తరలించడం చూసిన భక్తుడు సుధీర్ భజన భక్తులకు కాషాయ శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ అఖండలింగేశ్వర గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మంద నరసింహ మృతి చెందడం అత్యంత బాధాకరం

**-బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి**



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 15 ( ప్రజాజ్యోతి ) :

మంద నరసింహ మృతి చెందడం అత్యంత బాధాకరమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని తుర్కగూడ గ్రామానికి చెందిన ఓయూ విద్యార్థి నాయకుడు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ మంద సురేష్ తండ్రి మంద నరసింహ ఆదివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆయన యొక్క పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చిలుకల బుగ్గరాములు, బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు జెర్కోని రాజు, విద్యార్థి విభాగం అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్, బీఆర్ఎస్ నాయకులు ఏనుగు బుచ్చిరెడ్డి, కత్తుల కుమార్, రాజేష్, రాజిరెడ్డి, తదితరులున్నారు.

## వినాయక నిమజ్జనాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

**-మండపాల నిర్వాహకులకు ఏసీపీ కేపీవీ రాజు సూచన**

**-ఇబ్రహీంపట్నంలో గణనాథుడుకి ప్రత్యేక పూజలు**



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 15 ( ప్రజాజ్యోతి ) :

వినాయక నిమజ్జనాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు వివిధ మండపాల నిర్వాహకులకు సూచించారు. ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని అయ్యప్ప సొసైటీ ఆర్టీసీ, సాయిబాబా నగర్ కాలనీల వాసుల ఆహ్వానం మేరకు ఏసీపీ కేపీవీ రాజు ఆదివారం గణగణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ... నిమజ్జన ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. అనంతరం నిర్వాహకులు, కమిటీ సభ్యులు ఏసీపీ రాజును శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీఐ సత్యనారాయణ, మొద్దు సికిందర్ రెడ్డి, కావాలి సురేష్, భద్ర ధనరాజ్ గౌడ్, శివ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, కృష్ణ, గంగాపురం యాదయ్య, మధుకర్ రెడ్డి, లక్ష్మయ్య, శ్రీను, కుమార్, రాములు, కాలనీల వాసులు, తదితరులు పాల్గొన్నారు.